మరిన్ని కథనాల కోసం యుట్యూబ్‌లో ప్రసారమవుతున్న మా SREECHAKRA NewsTVని వీక్షించండి. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక : 193 | కర్నూలు | శుక్రవారం 21- 11 - 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## 'ఏఐ'పై సుందర్ పిచాయ్ కీలక వ్యాఖ్యలు

ఏఐలో పెట్టుబడులు పెరగడంలో హేతుబద్ధత లేదన్న సుందర్ పిచాయ్

వాస్తవానికి ఏ కంపెనీ కూడా ఏఐ ప్రభావాన్ని తట్టుకోలేదని వ్యాఖ్య



కృత్రిమ మేధ (ఏఐ) అంశంపై గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐ బుడగ పగిలితే ప్రతి కంపెనీపై ఆ ప్రభావం మిగతా 2లో

## అమెరికాలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతాం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌ను గట్టిగా వెనకేసుకొచ్చారు.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌ను గట్టిగా వెనకేసుకొచ్చారు. వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గి మిగతా 2లో

## గ్రామీ అవార్డులకు నామినేట్ అయిన దలైలామా

నోబెల్ బహుమతి గ్రహీత దలైలామా.. తొట్టతొలి సారి గ్రామీ అవార్డులకు నామినేట్ అయ్యారు.



ధర్మశాల: నోబెల్ బహుమతి గ్రహీత దలైలామా.. తొట్టతొలి సారి గ్రామీ అవార్డులకు నామినేట్ అయ్యారు. ఆధ్యాత్మిక ప్రవచనాలకు చెందిన దలైలామా ఆల్బమ్ ఆ పోటీలో ఉన్నది. మిగతా 2లో

## రైతు కళ్ళల్లో ఆనందమే ధ్యేయం



- రబీ పంట పెట్టుబడికి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు
- ఉమ్మడి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రబీ సీజన్‌లో రైతుల పెట్టుబడి కోసం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.
- నంద్యాల జిల్లాలోని బేతంచెర్ల మండలం ఎంబాయి గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిగతా 2లో

ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ చేసిన ప్రభుత్వం

ప్రేమ, సేవకు ప్రతిరూపం సత్యసాయి... బాబాతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం చంద్రబాబు

పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు

హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

రూ.100 స్మారక నాణెం, తపాలా బిళ్లను విడుదల చేసిన ప్రధాని, ముఖ్యమంత్రి

విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో బాబా సేవలను గుర్తు చేసుకున్న చంద్రబాబు

ఒకే ధర్మాన్ని ఆచరించాలి.. ఒకే ఆత్మను విశ్వసించాలనేది శ్రీ సత్యసాయిబాబా సందేశమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ లవ్ ఆల్, సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్ అని బాబా తెలిపారన్నారు.

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మన కాలంలో ప్రత్యక్ష దైవ స్వరూపంగా ప్రజలకు ప్రేమ, సేవ, శాంతి, సౌభాగ్యం మార్గాన్ని చూపించిన మహానుభావుడని కొనియాడారు.

ఆయన బోధనలు ప్రేమ, సేవా సిద్ధాంతానికి, సేవా కార్యక్రమాలకు మరింత శక్తి నింపాయన్నారు.

మనందరం కలిసి బాబా బోధించిన ప్రేమ, సేవ, ధర్మం, శాంతి సిద్ధాంతాలను మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు.

సత్యసాయి ట్రస్ట్, సేవాదళ్, భక్తులు అందరూ కలిసి భవిష్యత్ తరాలకు ఆయన మార్గాన్ని చేరవేయాలని, సత్యసాయిబాబా సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ప్రపంచంలో మనకు కనిపించిన ప్రత్యక్ష దైవం సత్యసాయి అని.. సత్యసాయికి సమ్మోహన శక్తి ఉందని.. ఎంతో మంది నాస్తికులను ఆధ్యాత్మికతవైపు మళ్లించారని ముఖ్యమంత్రి అన్నారు.

### అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రెండో విడత


# నిధులు విడుదల

**కడప జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన.. రైతులతో ముఖాముఖి**

**సత్యసాయిబాబా సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లాలి : ముఖ్యమంత్రి**

**రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు కేటాయింపు**

**ఈ భూమిపై మనం చూసిన దైవ స్వరూపం బాబా**



ప్రపంచంలో మనకు కనిపించిన ప్రత్యక్ష దైవం సత్యసాయి అని.. సత్యసాయికి సమ్మోహన శక్తి ఉందని.. ఎంతో మంది నాస్తికులను ఆధ్యాత్మికతవైపు మళ్లించారని ముఖ్యమంత్రి అన్నారు. మానవసేవే.. మాధవ సేవ అని సత్యసాయి బాబా భావించేవారన్నారు.

మానవసేవే.. మాధవ సేవ అని సత్యసాయి బాబా భావించేవారన్నారు.ఒకే ధర్మాన్ని ఆచరించాలి.. ఒకే ఆత్మను విశ్వసించాలనేది శ్రీ సత్యసాయిబాబా సందేశమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ లవ్ ఆల్, సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్ అని బాబా తెలిపారన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మన కాలంలో మిగతా 2లో

## 'విశాఖ ఉక్కు ప్లాంట్‌ను తెల్ల ఏనుగుతో పోల్చుతారా?'



- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసినవి అనుచిత వ్యాఖ్యలేనని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ మహిళా నేత విడదల రజిని ధ్వజమెత్తారు.
- విశాఖ ఉక్కును తెల్ల ఏనుగుతో పోల్చుతారా? అంటూ మండిపడ్డారు.
- ప్లాంట్ నిర్వహణ చంద్రబాబుకు భారంగా మారిందని, అందుకే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఉరేస్తున్నారని విమర్శించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసినవి అనుచిత వ్యాఖ్యలేనని మిగతా 2లో

## శ్రీ సత్యసాయిబాబా మహాసమాధిని దర్శించుకున్న ప్రధాని నరేంద్రమోడీ

**'వోకల్ ఫర్ లోకల్' మంత్రం**

పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ

రూ.100 స్మారక నాణెం, తపాలా బిళ్లను విడుదల చేసిన ప్రధాని

సాయి బోధించిన ప్రేమ, సేవా మార్గం ప్రపంచానికి ఆదర్శమని వ్యాఖ్య

శ్రీ సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవా మార్గాలు



ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో జరిగిన శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మిగతా 2లో

## ప్రజాస్వామ్యం ఖూనీ



ఎన్నికల కమిషన్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు

అడ్డుకుని తీరుతామని స్పష్టీకరణ

దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్షా లను నాశనం చేసేందుకు ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ముసుగులో ఎన్నికల కమిషన్(ఈసీ) కుట్ర పన్నిందని కాంగ్రెస్ ఆరోపించింది.

న్యూఢిల్లీ: దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్షా లను నాశనం మిగతా 2లో

### ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు.. 24 గంటల్లోనే

## రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ

**రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు**

ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ

వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయించే సరికొత్త సౌకర్యం

తుపాను నేపథ్యంలో రైతులకు ఉచితంగా టార్పాలిన్ల పంపిణీ



రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం నాటికి 32,793 మంది మిగతా 2లో

## ఆ ట్రీట్మెంట్ నరకం.. యువకులు అర్థం చేసుకోవాలి



- యువకులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు.
- డ్రగ్స్ మాన్పనించేందుకు డీహైడ్రేషన్ సెంటర్స్ లో చేర్పిస్తున్నారని అన్నారు.

యువకులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. ఓ కాలేజీ ఈవెంట్ లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ మాన్పనించేందుకు డీహైడ్రేషన్ సెంటర్స్ లో చేర్పిస్తున్నారని అన్నారు.ఆ డీహైడ్రేషన్ సెంటర్లు జైలు జీవితం మాదిరిగా మిగతా 2లో

జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత ఖమ్మం జిల్లాలో పర్యటించారు.

తుమ్మల నాగేశ్వర రావు లాంటి సీనియర్ నేతలను వదులుకోవడంతోనే బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిందని అన్నారు.

సీనియర్ నేతలను వదులుకొని కేసీఆర్ తప్పిదం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు.

రాజకీయ పార్టీ గురించి ఇప్పుడే ఆలోచన లేదు.. ఇంకా చాలా నేర్చుకోవాలని అభిప్రాయపడ్డారు.

ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ వైఫల్యాలతోనే కాంగ్రెస్ గెలిచిందని తెలిపారు.

జాగృతి జనం బాట కార్యక్రమంతో అధికార, ప్రతిపక్షాలు నిద్ర లేస్తున్నాయని అన్నారు.

20 ఏళ్లు పనిచేసిన నన్ను కుట్ర చేసి పార్టీకి, కుటుంబానికి దూరం చేశారు..

కాంగ్రెస్ పేరు ఎత్తితేనే ప్రజలు లకారాలతో తిడుతున్నారు.. అయినా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ ఎలా తెలిచిందో తెలియడం లేదని అన్నారు.

అలాంటి వారి గురించి కచ్చితంగా మాట్లాడుతాను.. అస్సలు వదిలే ప్రసక్తే లేదని అన్నారు.

### తెలంగాణ ప్రజలకు వజ్రాయుధం లాంటి

# పార్టీని అందిస్తా

**రాధమ్మకు మెరుగైన వైద్యం అందించాలి**

**రాజకీయ పార్టీ గురించి ఇప్పుడే ఆలోచన లేదు..**

జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడారు. తుమ్మల నాగేశ్వర రావు లాంటి సీనియర్ నేతలను మిగతా 2లో

తెలంగాణ ఆడబిడ్డలు రాజకీయాల్లోకి ధైర్యంగా రావాలనే వారి బరువును భుజానికి ఎత్తుకున్నానని చెప్పారు. నాపై ఇంకా నీచస్థాయిలో దాడి చేస్తారు.. అయినా సరే బెదిరేది లేదని అన్నారు. బీసీలకు పార్టీ పరంగా సీట్లు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో మోసానికి దిగుతున్నారు..



## మావోయిస్టులు తుపాకులు వీడి జనజీవన స్రవంతిలో కలవాలి



- స్థానిక సంస్థలకు పాలకవర్గాలు ఉండి సమావేశాలు నిర్వహిస్తే 15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్రం నుండి విడుదల అయ్యే అవకాశం ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు.
- రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగిసి 21 నెలలు దాటినా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో పంచాయతీలకు రావాల్సిన దాదాపు రూ. 4 వేల కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి.

స్థానిక సంస్థలకు పాలకవర్గాలు ఉండి సమావేశాలు నిర్వహిస్తే 15వ ఆర్థిక సంఘం నిధులు కేంద్రం నుండి మిగతా 2లో

## 'ఏఐ'పై సుందర్ పిచాయ్ కీలక వ్యాఖ్యలు

ఉంటుందని హెచ్చరించారు. ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పెట్టుబడులు పెరుగుతున్నాయని, ఇదో అసాధారణ సందర్భమని, ప్రస్తుతం కొనసాగుతున్న 'ఏఐ' బూమ్‌లో హేతుబద్ధత లేదని అన్నారు.ఒకవేళ ఏఐ విస్ఫోటనం చెందితే దాని ప్రభావం అంతటా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ విస్ఫోటనాన్ని ఎదుర్కొనే స్థితిలో గూగుల్ సంస్థ ఉందా? అని అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ, ఆ తుఫాన్‌ను తమ కంపెనీ తట్టుకుంటుందని, కానీ ఏదైనా సాధ్యమే అని ఆయన అన్నారు. వాస్తవానికి ఏ కంపెనీ కూడా ఏఐ ప్రభావానికి లోనుకాకుండా ఉండలేదని అన్నారు.ఆ జాబితాలో తమ సంస్థ కూడా ఉందని సుందర్ పిచాయ్ అన్నారు. చాట్‌జీపీటీ, ఓపెన్‌ఏఐతో పోటీ ఉన్న నేపథ్యంలో ఆల్ఫాబెట్‌కు పెట్టుబడులు రెట్టింపు అయినట్లు చెప్పారు. ఏఐకి చెందిన సూపర్ చిప్స్‌ను ఆల్ఫా సంస్థ డెవలప్ చేస్తోందని తెలిపారు. ఏఐ చెప్పే ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకూడదని అన్నారు.

## అమెరికాలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతాం

హత్య కేసులో సౌదీ యువరాజు పాత్ర లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో సొంత దేశ నిఘా వర్గాల నివేదికను సైతం పక్కనపెట్టి, వైట్‌హౌస్‌లో యువరాజుకు మద్దతుగా మాట్లాడారు. ఈ వ్యవహారంపై ప్రశ్నించిన ఓ జర్నలిస్టుపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ వైట్‌హౌస్ పర్యటన సందర్భంగా ఓవల్ ఆఫీస్‌లో సమావేశం జరిగింది. ఈ క్రమంలో ఏబీసీ న్యూస్ రిపోర్టర్ ఒకరు ఖషోగ్గి హత్య గురించి ప్రశ్నించారు. అమెరికా నిఘా సంస్థలే యువరాజు పాత్ర ఉందని నిర్ధారించగా, ఆయన్ను ఎలా నమ్మాలని అడిగారు. దీంతో ట్రంప్ వెంటనే కల్పించుకుని "ఫేక్ న్యూస్" అంటూ విరుచుకుపడ్డారు. "మీరు ప్రస్తావిస్తున్న వ్యక్తి (ఖషోగ్గి) చాలా వివాదాస్పదుడు. ఆయన్ను చాలా మంది ఇష్టపడరు. ఏదేమైనా, ఈ హత్య గురించి యువరాజుకు ఏమీ తెలియదు. మా అతిథిని ఇలాంటి ప్రశ్నలతో ఇబ్బంది పెట్టొద్దు" అని వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై సౌదీ యువరాజు కూడా స్పందించారు. ఖషోగ్గి హత్య చాలా బాధాకరమని, అదొక పెద్ద తప్పిదమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తమ వ్యవస్థలను మెరుగుపరుచుకున్నామని తెలిపారు. మరోవైపు, ట్రంప్ మానవ హక్కుల విషయంలో సౌదీ ఎంతో అభివృద్ధి సాధించిందని, యువరాజు పనితీరు గర్వకారణంగా ఉందని ప్రశంసించారు.ఈ సందర్భంగా, అమెరికాలో సౌదీ పెట్టుబడులను 600 బిలియన్ డాలర్ల నుంచి 1 ట్రిలియన్ డాలర్లకు పెంచుతున్నట్లు యువరాజు ప్రకటించారు. 2021లో అమెరికా నిఘా వర్గాలు విడుదల చేసిన నివేదిక ప్రకారం ఖషోగ్గి హత్యకు మహమ్మద్ బిన్ సల్మాన్ ఆమోదం ఉందని స్పష్టంగా ఉంది. బైడెన్ ప్రభుత్వం మొదట్లో సౌదీని 'పారియా' (వెలివేయబడిన దేశం)గా అభివర్ణించినా, ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పెరిగిన చమురు ధరల నేపథ్యంలో తన వైఖరిని మార్చుకుని సౌదీతో సంబంధాలను పునరుద్ధరించుకుంది. అయితే, నిఘా వర్గాల నివేదికను తోసిరాజని ట్రంప్ సౌదీ యువరాజుకు అండగా నిలవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## గ్రామీ అవార్డులకు నామినేట్ అయిన దలైలామా

ద రిఫ్లెక్సన్స్ ఆఫ్ హిజ్ హోలినెస్ ద దలైలామా అన్న టైటిల్‌తో ఉన్న ఆల్బమ్ గ్రామీలకు పోటీపడుతున్నది. 90 ఏళ్ల వయసులో దలైలామా ఆ అవార్డుకు నామినేట్ కావడం ఓ మైలురాయిగా భావిస్తున్నారు.బెస్ట్ ఆడియో బుక్, నారేషన్, స్టోరీ టెల్లింగ్ రికార్డింగ్ కేటగిరీల్లో దలైలామా ప్రవచనాల ఆడియో పోటీపడుతున్నది. 2026 ఫిబ్రవరి 1న లాస్ ఏంజిల్స్‌లో 68వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం జరగనున్నది. కరుణ, ఆత్మ శాంతి, భావోద్వేగాల గురించి దలైలామా చేసిన ప్రసంగాలకు.. సరోద్ వాయిద్యకారుడు అంజద్ అలీ ఖాన్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అందించారు. అంజద్ కుమారుడు అమన్ అలీ బంగాష్, అయ్యన్ అలీ బంగాష్ కూడా మ్యూజిక్ కంపోజ్ చేశారు.దలైలామా ఆల్బమ్ కోసం అంతర్జాతీయ కళాకారులు ఆండ్రా డే, మ్యాగీ రోజర్స్, టోనీ సుమ్మర్, టెడ్ నాష్, దేవ్ సోవా, రూఫస్ వెయిన్‌రైట్ పనిచేశారు. ఈ ఆల్బమ్‌ను గ్రామీ అవార్డు విజేత కబీర్ సెహగల్ ప్రొడ్యూస్ చేశారు. దలైలామాకు ప్రతిష్టాత్మక గుర్తింపు రావడం సంతోషకరమని అంజద్ అలీ ఖాన్ పేర్కొన్నారు.

## రైతు కళ్లల్లో ఆనందమే ధ్యేయం

ఉమ్మడి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకం అమల్లో భాగంగా రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రబీ సీజన్‌లో రైతుల పెట్టుబడి కోసం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.నంద్యాల జిల్లాలోని బేతంచెర్ల మండలం ఎంబాయి గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి, టీడీపీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, వ్యవసాయ శాఖ ఏడీఏ నున్న వెంకటేశ్వర్లు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి మండలం నుంచి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్- 2025-26 సంవత్సరానికి సంబంధించి రెండవ విడత రైతులకు ఖరీఫ్ కు చేయూతగా అన్నదాత సుఖీభవ ద్వారా నిధులు విడుదల చేశారన్నారు. ఇందులో అన్నదాత సుఖీభవ ద్వారా రూ.5వేలు, పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.2వేలు మొత్తం రూ.7వేలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు రూ.3,135 కోట్లు జమ చేశారని మంత్రి వివరించారు.ఇందులో నంద్యాల జిల్లాకు సంబంధించి మొత్తం 2,06,052 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.103.03 కోట్లు, పీఎం కిసాన్ లబ్ధిదారులు 183543 మందికి రూ.36.68 కోట్లు, మొత్తం రూ 139.71 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశారన్నారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ వివరాలను సభకు వివరించారు.

## 'విశాఖ ఉక్కు ప్లాంట్‌ను తెల్ల ఏనుగుతో పోల్చుతారా?'

మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ మహిళా నేత విడదల రజిని ధ్వజమెత్తారు.విశాఖ ఉక్కును తెల్ల ఏనుగుతో పోల్చుతారా? అంటూ మండిపడ్డారు. ప్లాంట్ నిర్వహణ చంద్రబాబుకు భారంగా మారిందని, అందుకే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఉరేస్తున్నారని విమర్శించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన రజిని.. చంద్రబాబు మైండ్ సెట్ ఎప్పుడూ ప్రైవేటీకరణే అని విషయం మరోసారి రుజువైందన్నారు.'పేదరిక నిర్మూలన కాదు, పేదలనే నిర్మూలించాలన్నట్టుగా చంద్రబాబు ఆలోచనలు ఉంటాయి. ఎన్నికలకి ముందు ప్లాంటు కోసం పోరాడతామన్నారు. అధికారంలోకి వచ్చాక తెల్ల ఏనుగుతో పోల్చుతున్నారు. వైఎస్ జగన్ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకుంటూ వచ్చారు. కేంద్రానికి లేఖలు రాయటమే కాదు, సభల్లో కూడా ప్రధాని మోదీని నేరుగా అడిగారు. ప్లాంటు బాగు కోసం జగన్ అన్ని ప్రయత్నాలూ చేశారు.కానీ చంద్రబాబు మాత్రం ప్లాంటుకు ఉరి బిగించి ఆ తాడును కేంద్రం చేతిలో పెట్టారు. చంద్రబాబును నమ్ముకుని ఏ వర్గమూ బాగు పడలేదు. రైతులతో సహా ప్రతి వర్గమూ రోడ్డున పడింది.ఇప్పుడు స్టీల్ ప్లాంట్ కార్మికుల పరిస్థితి దారుణంగా తయారయింది. లక్షలాది కార్మికులు, ఉద్యోగుల జీవితాలను రోడ్డున పడేశారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ కుట్రను చంద్రబాబు ఆపేయాలి. వీలైతే మంచి చేయాలే తప్ప నాశనం చేయొద్దు. వైఎస్సార్ సీపీ కార్మిక పక్షమే. స్టీల్ ప్లాంటును కాపాడుకోవటానికి ఎంత దూరమైనా వెళ్తాం' అని ఆమె స్పష్టం చేశారు.

## ఆ ట్రీట్మెంట్ నరకం..యువకులు అర్థం చేసుకోవాలి

ఉంటున్నాయని చెప్పారు. అత్యంత దారుణంగా అందులో ట్రీట్మెంట్ ఉంటుందని తెలిపారు. రెండు మూడు నెలలు అందులో చేర్పించి ట్రీట్మెంట్ ఇప్పిస్తే తప్ప అందులో నుండి బయటకు రాలేరని అన్నారు.పిల్లలను అందులో చేర్పించి తల్లిదండ్రులు కూడా నరకం అనుభవిస్తారని చెప్పారు. పేరెంట్స్ ఎంతో కష్టపడి పిల్లలను కాలేజీల్లో చేర్పిస్తున్నారని కాబట్టి అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. స్నేహితులు చెప్పారనో, ఎవరో చెప్పారనో చెడు అలవాట్లు చేసుకోవద్దని కోరారు. ప్రభుత్వం కూడా డ్రగ్స్, గంజాయి పట్ల సీరియస్ గా ఉందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం ఈగల్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసిందని తెలిపారు.

## మావోయిస్టులు తుపాకులు వీడి జనజీవన స్రవంతిలో కలవాలి

విడుదల అయ్యే అవకాశం ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు.రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగిసి 21 నెలలు దాటినా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో పంచాయతీలకు రావాల్సిన దాదాపు రూ. 4 వేల కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి.ఎన్నికలు జరిపి పాలకవర్గాలు ఏర్పాటు చేసినప్పుడే ఆ నిధుల విడుదల సాధ్యమైతుందన్నారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్?పేరుతో బీసీల ఓట్లు పొందడానికే ఉపయోగించుకుంది తప్ప రిజర్వేషన్లు ఇవ్వడానికి తగిన న్యాయపరమైన చర్యలు మాత్రం తీసుకోలేదని మండిపడ్డారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు కాంగ్రెస్ కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా, కేవలం పార్టీ స్థాయిలోనే ఇస్తామన్న ధోరణి అన్యాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాన్ని ఇతర పార్టీలపై మోపడానికి ప్రయత్నించడం సరైనది కాదని, కనీసం ఇప్పుడైనా సర్పంచ్ ఎన్నికలను నిర్వహించాలని సూచించారు.బీజేపీ తరఫున పోటీ చేస్తున్న కార్యకర్తలు, నాయకులకు సంబంధించి అన్ని వివరాలను పరిశీలించి, పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పించి బీసీలకు పెద్దపీట వేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ 'కగార్' ద్వారా దేశంలో ఉగ్రవాదం, మావోయిస్టు చర్యలను నిర్మూలించే దిశగా నిర్ణయాత్మక చర్యలు తీసుకుందన్నారు.అనేక దశాబ్దాలుగా మావోయిస్టులు పేదలను, దళితులు, గిరిజనులను, పోలీసులను, పోలీస్ ఇన్ఫార్మర్ల పేరుతో అనేక మంది ప్రజలతో పాటు బిజెపి, ఏబీవీపీ కార్యకర్తలను పొట్టనబెట్టుకున్నారు. కేంద్రం మావోయిస్టులకు తుపాకులు వదిలి వచ్చే మార్చి 31లోగా లొంగిపోవాలని బలంగా హెచ్చరిక జారీ చేసింది. వారికి లొంగిపోవడానికి అవకాశం కూడా ఇచ్చింది.అందుకే మావోయిస్టులు తుపాకీ వీడి జన జీవన ప్రవంతిలో కలవాలన్నారు.

# అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదల

ప్రత్యక్ష దైవ స్వరూపంగా ప్రజలకు ప్రేమ, సేవ, శాంతి, సౌభాగ్యం మార్గాన్ని చూపించిన మహానుభావుడని కొనియాడారు. ఆయన బోధనలు ప్రేమ, సేవా సిద్ధాంతానికి, సేవా కార్యక్రమాలకు మరింత శక్తి నింపాయన్నారు. మనందరం కలిసి బాబా బోధించిన ప్రేమ, సేవ, ధర్మం, శాంతి సిద్ధాంతాలను మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. సత్యసాయి ట్రస్ట్, సేవాదళ్, భక్తులు అందరూ కలిసి భవిష్యత్ తరాలకు ఆయన మార్గాన్ని చేరవేయాలని, సత్యసాయిబాబా సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో మనకు కనిపించిన ప్రత్యక్ష దైవం సత్యసాయి అని.. సత్యసాయికి సమ్మోహన శక్తి ఉందని.. ఎంతో మంది నాస్తికులను ఆధ్యాత్మికతవైపు మళ్లించారని ముఖ్యమంత్రి అన్నారు. మానవసేవే.. మాధవ సేవ అని సత్యసాయి బాబా భావించేవారన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలనే సదుద్దేశంతో సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించామన్నారు .ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా చూడాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. భారత ఆధ్యాత్మిక ప్రకాశాన్ని ప్రపంచానికి చూపించాలని కోరుకుంటున్నారన్నారు. అందులో భాగంగా ఆయుర్వేదం, యోగ, ధ్యానం వంటి అంశాలను ప్రధానంగా ప్రచారం చేస్తున్నారని పేర్కొనారు. ఉత్సవాల్లో భాగంగా ప్రపంచ ప్రజలకు శాంతి, సేవా సందేశాన్ని అందించడంలో భాగస్వామినైనందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ప్రజా సేవలో మరింత నిబద్ధతతో పనిచేసే శక్తి తనకు లభించాలని ఆకాంక్షించారు.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కడప జిల్లాలో పర్యటిస్తున్నారు. పుట్టపర్తి సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన ఆ కార్యక్రమం ముగిసిన వెంటనే కడప జిల్లా వెల్లటూరుకు చేరుకున్నారు.ప్రస్తుతం ఆ గ్రామంలో ఎరువుల షాపులను పరిశీలించారు. ప్రస్తుతం రైతులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. రైతుల సమస్యలపై చర్చలు జరుగుతున్నాయి. అనంతరం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు.ఈ పథకం ద్వారా 46.86 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున ఖాతాల్లో జమ కానుంది. ఇందుకోసం మొత్తం రూ.3135 కోట్లు విడుదల చేయనున్నారుఆంధ్రప్రదేశ్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.3,200 కోట్లు జమ అయ్యాయి.కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో పర్యటించిన సీఎం చంద్రబాబు, తొలుత 'మన గ్రోమోర్' ఎరువుల కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ స్థానిక రైతులతో కాసేపు ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ నుంచి నిధులను విడుదల చేశారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ అయినట్లు అధికారులు తెలిపారు.ఇదే సమయంలో, ఈ పథకంలోని కేంద్ర ప్రభుత్వ వాటా అయిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులను ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూర్ నుంచి విడుదల చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి ఖర్చులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వం పేర్కొంది.ఈ భూమిపై మనకు తెలిసిన, మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. ప్రేమ, సేవ, శాంతి, పరిష్కారానికి బాబా నిలువెత్తు నిదర్శనమని ఆయన కొనియాడారు. పుట్టపర్తిలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబా సేవలను స్మరించుకుంటూ ప్రధాని రూ.100 విలువైన స్మారక నాణేన్ని, ప్రధాని మోదీతో కలిసి సీఎం చంద్రబాబు స్మారక తపాలా బిళ్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో ఆయన శత జయంతి వేడుకలు జరుపుకోవడం అదృష్టమని అన్నారు. "లవ్ ఆల్, సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్" అనేది సత్యసాయి చూపిన మార్గమని, విశ్వశాంతి, సకల జనుల సంతోషం అనే ఉన్నత భావనతో ఆయన జీవించారని గుర్తుచేశారు. "మానవ సేవే మాధవ సేవ" అని కేవలం బోధించడమే కాకుండా, దాన్ని ఆచరించి ఫలితాలు చూపించిన మహనీయుడు బాబా అని పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రజలకు వజ్రాయుధం లాంటి పార్టీని అందిస్తా

వదులుకోవడంతోనే బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిందని అన్నారు. సీనియర్ నేతలను వదులుకొని కేసీఆర్ తప్పిదం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడే ఆలోచన లేదు.. ఇంకా చాలా నేర్చుకోవాలని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పేరు ఎత్తితేనే ప్రజలు లకారాలతో తిడుతున్నారు.. అయినా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ ఎలా తెలిచిందో తెలియడం లేదని అన్నారు. ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ వైఫల్యాలతోనే కాంగ్రెస్ గెలిచిందని తెలిపారు. జాగృతి జనం బాట కార్యక్రమంతో అధికార, ప్రతిపక్షాలు నిద్ర లేస్తున్నాయని అన్నారు. 20 ఏళ్లు పనిచేసిన నన్ను కుట్ర చేసి పార్టీకి, కుటుంబానికి దూరం చేశారు.. అలాంటి వారి గురించి కచ్చితంగా మాట్లాడుతాను.. అస్సలు వదిలే ప్రసక్తే లేదని అన్నారు. తాను చాలా ధైర్యవంతురాలిని.. ఆరు నెలలు జైల్లో పెట్టినా భయపడలేదు.. వేరే వాళ్లైతే డిప్రెషన్‌తో ఇంటికే పరిమితమయ్యే వాళ్లని వెల్లడించారు. తెలంగాణ ఆడబిడ్డలు రాజకీయాల్లోకి ధైర్యంగా రావాలనే వారి బరువును భుజానికి ఎత్తుకున్నానని చెప్పారు. నాపై ఇంకా నీచస్థాయిలో దాడి చేస్తారు.. అయినా సరే బెదిరేది లేదని అన్నారు. బీసీలకు పార్టీ పరంగా సీట్లు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో మోసానికి దిగుతున్నారు.. ఆయన చర్య వందకు వెయ్యి శాతం బీసీలను మోసం చేయటమే.. బీసీ ద్రోహిగా మిగిలిపోవద్దు అని రేవంత్ రెడ్డికి సూచించారు. బీసీ రిజర్వేషన్లు పెంచాకే స్థానిక సంస్థల నిర్వహించాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్‌లో కొనసాగినన్ని రోజులు నన్ను నిజామాబాద్‌కే పరిమితం చేశారు.. అందుకే ఇప్పుడు రాష్ట్రమంతా తిరుగుతున్నాను.. జాగృతిని బలోపేతం చేస్తున్నాను. ఏదో పార్టీ పెట్టామా? నడిపించామా అన్నట్లుగా మాత్రం చేయను.. పార్టీ పెట్టేది ఉంటే మాత్రం హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ పెట్టి ఢంకా బజాయించి ప్రకటిస్తా.. తెలంగాణ ప్రజలకు వజ్రాయుధం లాంటి పార్టీని అందిస్తానని కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. కానీ.. ఇప్పుడే ఆ పని చేయను అని.. ముందు ముందు పరిస్థితులు చూసి నిర్ణయం తీసుకుంటానని అన్నారు. ప్రస్తుతం నాకు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఫ్రెంచ్ విప్లవం, తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ మలి ఉద్యమం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళుతున్నానని చెప్పారుాకర్లపాడు గ్రామంలో సామినేని రామారావుని దారుణంగా చంపేశారు. 20 రోజులైనా ఎఫ్ఐఆర్‌లో పేర్లు ఉన్న వారిని పోలీసులు విచారించలేదు. మధిరలో ఇది మూడో రాజకీయ హత్య. ఇలాంటి విషయాల్లో పోలీసులు మౌనం మంచిది కాదు. తెలంగాణలో హత్య రాజకీయాలను ఎంకేరజ్ చేయవద్దు. ఈ మూడు రాజకీయ హత్యలపై డీజీపీ దృష్టి పెట్టి విచారణ చేపట్టాలి. రేపు హైదరాబాద్‌లో డీజీపీని కలుస్తా. రామారావు కుటుంబ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేస్తానని కల్వకుంట్ల కవిత ప్రకటించారు.రాధమ్మకు ప్రభుత్వం అండగా నిలవాలని, విధులకు వెళుతున్న క్రమంలో జరిగిన ప్రమాదంపై ప్రభుత్వం స్పందించి ఆమెకు అండగా నిలవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.ఆస్పత్రి యాజమాన్యం ఆమెకు మెరుగైన చికిత్స అందించి త్వరలో కోలుకునేలా చేయాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా కురవి కేజీబీవీ పాఠశాలలో విధులకు వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో ఖమ్మం జిల్లా కేంద్రంలోని టిఆర్ ఆర్ ఆర్థోపెటిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాధమ్మను మంగళవారం ఆమె పరామర్శించారు.అలాగే అదే ప్రమాదంలో మరో ఉపాధ్యాయురాలు స్వరూప ను పరామర్శించారు.అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి నిరుపేద కుటుంబానికి ఆస్పత్రి యాజమాన్యం కూడా చేయూతను అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతిపెద్ద ప్రమాదం నుంచి బయటపడిన ఉపాధ్యాయురాలికి గురుకుల పాఠశాల,విద్యాశాఖ అండగా నిలవాలని,ఆమె ఉద్యోగ భద్రత కల్పించి కుటుంబానికి ఆసరాగా నిలవాలని సూచించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సూచన మేరకు టిఆర్ఆర్ ఆస్పత్రి వైద్యులు తోట లక్ష్మణ్ కుమార్ స్పందించి కేవలం చికిత్స కు సంబంధించి వైద్య ఖర్చులు మాత్రమే తీసుకోవడం జరుగుతుందని,అదనపు ఖర్చులు తీసుకోబోమని హామీ ఇచ్చారు.

# శ్రీ సత్యసాయిబాబా మహాసమాధిని దర్శించుకున్న ప్రధాని నరేంద్రమోడీ

ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.100 స్మారక నాణేన్ని, ప్రత్యేక తపాలా బిళ్లను ఆవిష్కరించారు.హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో మోదీ మాట్లాడుతూ.. సత్యసాయి బాబా జీవితం 'వసుధైవ కుటుంబం' అనే భారతీయ భావనకు నిలువుటద్దమని కొనియాడారు. "లవ్ ఆల్, సర్వ్ ఆల్" అనే ఆయన సందేశం అజరామరమని, బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన స్థాపించిన సంస్థలు మానవ సేవే మాధవ సేవ స్ఫూర్తితో సేవలను కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. భుజ్ భూకంపం వంటి విపత్తుల సమయంలో సత్యసాయి సేవాదళ్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో 100 గిర్ జాతి ఆవులను పేద కుటుంబాలకు ప్రధాని తన చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'రాష్ట్రీయ గోకుల్ మిషన్' ద్వారా పేదల జీవితాల్లో మార్పు తెస్తున్నామని వివరించారు.దేశం 'వికసిత్ భారత్' లక్ష్యంతో ముందుకు సాగుతోందని, దీనికి ప్రజా భాగస్వామ్యం అత్యంత కీలకమని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ 'వోకల్ ఫర్ లోకల్' మంత్రాన్ని స్వీకరించి, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరారు. తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థలు బలపడి 'ఆత్మనిర్భర్ భారత్' సాకారమవుతుందని పేర్కొన్నారు. సత్యసాయి బాబా ప్రేరణతో కరుణ, శాంతి మార్గంలో పయనిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.శ్రీసత్య సాయి బాబా జయంతి ఉత్సవాలలో భాగంగా బాబా మహా సమాధి దర్శనార్థం భారత ప్రధాని నరేంద్రమోడీ పుట్టపర్తికి విచ్చేశారు. ప్రత్యేక విమానంలో శ్రీ సత్య సాయి పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన ప్రధాని నరేంద్రమోడీకి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి నారా లోకేశ్‌తోపాటు ఇతర మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు ఘన స్వాగత పలికారు.అనంతరం శ్రీ సత్య సాయి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన ప్రశాంతి మందిరానికి ప్రధాని నరేంద్రమోడీ చేరుకున్నారు.అక్కడ ప్రధా నరేంద్రమోడీకి సత్య సాయి ట్రస్ట్ సభ్యులు సాగర స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం సాయి కుల్వంత్ మందిరంలో బాబా మహా సమాధిని దర్శించుకున్న వారు ఆధ్యాత్మిక చింతనలో మునిగిపోయారు. అనంతరం సాయి భక్తి గానామృతం సంగీత కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ పాల్గొన్నారు.అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో జరుగుతున్న సత్యసాయి జయంతి వేడుకలలో ప్రధాని నరేంద్రమోడీ పాల్గొననున్నారు. ప్రధాని నరేంద్రమోడీతోపాటు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి నారా లోకేశ్, సత్యకుమార్ యాదవ్, సవితతోపాటు ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. ఈ సందర్భగా శ్రీ సత్యసాయి రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంపులను సైతం ప్రధాని నరేంద్రమోడీ ఆవిష్కరించనున్నారు.ఇకపోతే రూ.100 నాణెం ఒకవైపు సత్యసాయిబాబా చిత్రం మరోవైపు అశోక్ స్తంభంతో ఉంది. త్వరలో ఆన్ లైన్ బుకింగ్ ద్వారా నాణెం క్రయ, విక్రయాలు జరగనున్నాయి..శ్రీసత్య సాయి బాబా జయంతి ఉత్సవాలలో భాగంగా బాబా మహా సమాధి దర్శనార్థం క్రికెట్ మాజీ దిగ్గజం సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ మాజీ హీరోయిన్ ఐశ్వర్య బచ్చన్ పుట్టపర్తికి విచ్చేశారు. ప్రత్యేక విమానంలో శ్రీ సత్య సాయి పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన సచిన్ టెండూల్కర్, ఐశ్వర్య బచ్చన్ కు బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు చాముండేశ్వరి నాథ్ ,జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన ప్రశాంతి మందిరానికి చేరుకున్న సచిన్ టెండుల్కర్ ఐశ్వర్య బచ్చన్ కు సత్య సాయి ట్రస్ట్ సభ్యులు సాగర స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం సాయి కుల్వంత్ మందిరంలో బాబా మహా సమాధిని దర్శించుకున్న వారు ఆధ్యాత్మిక చింతనలో మునిగిపోయారు. అనంతరం సాయి భక్తి గానామృతం సంగీత కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇకపోతే నవంబర్ 18న శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. రథాన్ని లాగి సత్యసాయి శత జయంతి వేడుకలను మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, మంత్రి సవిత , కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే సింధూర, ఎమ్మెల్యే పరిటాల సునీతలు ప్రారంభించారు. రథానికి ముందు భాగాన సత్యసాయి విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా చిన్నికృష్ణులు గోపికమ్మల వేషధారణతో సందడి చేశారు. కోలాటం, చెక్కభజనలు, కీలుగుర్రాలు, గొరవయ్యల నృత్యంతో రథోత్సవం ఆసాంతం చూపరులను మంత్రముగ్ధులను చేసింది. ఈ వేడుకలను తిలకించడానికి దేశ విదేశీ నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో పుట్టపర్తి పురవీధులు కిక్కిరిసిపోయాయి. మరోవైపు భక్తులకు దాతలు ఆహార పొట్లాలు, మంచినీరు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు.. 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ

రైతుల నుంచి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, వారి ఖాతాల్లో రూ.560.48 కోట్లను జమ చేశామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 30 శాతం అధికమని ఆయన వెల్లడించారు. విజయవాడ రూరల్ కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధాన్యం కొనుగోళ్ల పురోగతిని వివరించారు.రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ, నిజాయతీగా కొనుగోళ్లు జరుపుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారని, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని, ఈసారి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం వల్లే కొనుగోళ్లు పెరిగాయని అన్నారు. ధాన్యం అమ్మిన వారిలో చిన్న, సన్నకారు రైతులతో పాటు 6,600 మంది కౌలు రైతులు కూడా ఉన్నారని వివరించారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని మంత్రి మనోహర్ తెలిపారు. ఈ ప్రక్రియను ఒక సవాలుగా తీసుకుని, దేశంలోనే తొలిసారిగా 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని గర్వంగా చెప్పారు. గుంటూరు జిల్లాకు చెందిన పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఖాతాలో 6 గంటల్లోనే రూ.2.08 లక్షలు, ఏలూరు జిల్లా భీమడోలుకు చెందిన నీలం త్రిమూర్తులు ఖాతాలో 5 గంటల్లోనే డబ్బులు జమ చేశామని ఉదాహరణగా పేర్కొన్నారు.సాంకేతికతను వినియోగిస్తూ రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలోనే మొదటిసారిగా వాట్సాప్ ద్వారా రైతులు తమ ధాన్యాన్ని ఏ రోజు, ఏ మిల్లుకు అమ్మాలో వారే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. 73373 59375 నంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపితే, షెడ్యూల్ వివరాలు వాట్సాప్‌లోనే వస్తాయని, ఇప్పటివరకు 500 మంది రైతులు ఈ సేవలను వినియోగించుకున్నారని వివరించారు.రానున్న అల్పపీడన తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు. రైతు భరోసా కేంద్రాల్లో 50 వేల టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని, ఇప్పటికే 19 వేల టార్పాలిన్లను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. గోనె సంచుల కొరత లేకుండా 6.34 కోట్ల గోతాలను సిద్ధం చేశామన్నారు. ఈ సీజన్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్యం ఖూనీ

చేసేందుకు ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ముసుగులో ఎన్నికల కమిషన్(ఈసీ) కుట్ర పన్నిందని కాంగ్రెస్ ఆరోపించింది. దీనికి నిరసనగా డిసెంబర్ మొదటివారంలో ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో భారీ ర్యాలీ చేపడతామని ప్రకటించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ అమలవుతున్న సమయంలో ఈసీ వైఖరి తీవ్ర నిరుత్సాహం కలిగించిందని పేర్కొంది. లక్షిత ఓట్లను తొలగించే ఉద్దేశంతోనే ఈ ప్రక్రియ సాగిందని ఆరోపించింది. కేంద్రంలోని బీజేపీ ఛత్రం కింద పనిచేయడం లేదని ఈసీ తక్షణమే నిరూపించుకోవాలని డిమాండ్ చేసింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ%-%కాంగ్రెస్ సారథ్యంలోని మహాగఠ్‌బంధన్ అనూహ్యంగా ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమావేశమైంది.కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సారథ్యంలో మంగళవారంజరిగిన ఈ భేటీలో రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఎస్ఐఆర్ జరిగే 12 రాష్ట్రాల అధ్యక్షులు, శాసనసభా పక్షాల నేతలు, పార్టీ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రతిపక్ష పార్టీలను నాశనం చేసేందుకు ఈసీ ప్రయత్నించడం, దేశ చరిత్రలో ఇదే మొదటిసారని పేర్కొన్నారు. 'మేం జనంలోకి వెళతాం. డిసెంబర్ మొదటి వారంలో రాంలీలా మైదాన్‌లో లక్షలాది మంది ప్రజలతో భారీ ర్యాలీ చేపడతాం.ఈసీ బండారాన్ని బట్టబయలు చేస్తాం'అని వేణుగోపాల్ తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ..ఎస్ఐఆర్ ప్రక్రియ సమగ్రతపై అనుమానాలు వ్యక్తం చేశారు. నిష్పాక్షికంగా ఓటరు జాబితాను రూపొందించాల్సిన ఈసీ..రాజకీయ పక్షాలపై పక్షపాతంతో వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. అసలైన ఓటర్లను తొలగించేందుకే ఈ ప్రక్రియను ఈసీ హడావుడిగా చేపడుతోందన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై రాజకీయంగా, సంస్థాగతంగా, న్యాయపరంగా కాంగ్రెస్ పోరాడుతుందని చెప్పారు.ఎన్నికల ప్రక్రియ సమగ్రతను పరిరక్షించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని ఖర్గే ఎక్స్‌లో స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజల్లో ఇప్పటికే విశ్వాసం తగ్గిపోగా, ఎస్ఐఆర్ ప్రక్రియ సమయంలో ఈసీ వైఖరి మరింత నిరుత్సాహపూరితంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల పక్షాన, రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నట్లు, ఏ రాజకీయ పార్టీకి లోబడి పనిచేయడం లేదని తక్షణం ఈసీ నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అన్ని రకాల పాలసీలను ప్రకటిస్తామని ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంగళవారం బేగంపేటలో నిర్వహించిన బ్యాంకర్స్ 47వ త్రైమాషిక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా 13 శాతం జీడీపీ పెరుగుదల టార్గెట్ గా 2047 రోడ్ మ్యాప్ ను విడుదల చేయబోతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం 10 శాతం చొప్పున పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యుత్తు సరఫరా లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు ఔటర్ రింగ్ రోడ్డును కలుపుతూ అనేక ఇండస్ట్రియల్ కారిడార్ల నిర్మాణం, మూసి పునర్జీవనం వంటి అంశాలను వివరించి ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడిదారులను పెద్ద ఎత్తున ఆకర్షించబోతున్నామన్నారు .హైదరాబాద్ మహానగరం తో పాటు తెలంగాణ రాష్ట్రం వ్యూహాత్మకంగా, వాతావరణం, భాష, భూమి, తక్కువ ధరలకే నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, బలమైన విద్యుత్ సరఫరా వ్యవస్థ వంటి అంశాలను వివరించి పెట్టుబడిదారులను ఆకర్షించినట్టు పేర్కొన్నారు. బ్యాంకర్లు కార్పొరేట్ సంస్థలతోపాటు స్వయం సహాయక సంఘాలు, సూక్ష్మ మధ్యతరహా, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యం అంశాలపై ప్రధానంగా దృష్టి సారించిందని బ్యాంకర్లు సి ఎస్ ఆర్ నిధులను చీఫ్ సెక్రటరీ మొదలు కలెక్టర్ వరకు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నీ సంప్రదించి ఈ రంగాల్లో సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయాలని సూచించారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బొప్పరాజును.

మర్యాదపూర్వకంగా

కలిసిన వ్యవసాయ సంచారకులు జక్కి గణేష్.



**మార్కాపురం నవంబర్ 20 శ్రీ చక్ర:** మార్కాపురం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లను ప్రకాశం జిల్లా గ్రామ వ్యవసాయ సహాయక సంఘం అధ్యక్షులు జక్కి గణేష్ సాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు..ఉద్యోగుల జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులు సమస్యలు గురుంచి వివరించారు.వ్యవసాయ సహాయకుల సంఘం స్థానికంగా ఉన్న వారిని సుమారు 150-200కకి మి దూరం లో బదిలీ లు చేయడమా వలన ప్రయాణించలేక పడుతున్న ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన బకాయిలు డి ఎ లు మరియు పి ఆర్ సి మొదలగు పాలసీ విషయాలు సచివాలయం ఉద్యోగులు గ్రామ వ్యవసాయ సహాయకులు పడుతున్న ఇబ్బందులు గురుంచి క్షుణంగా వివరించడమా జరిగింది.వారు త్వరలో జరగబోయూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ లో ప్రస్తావించి తాగు న్యాయం చేస్తాను అని భరోసా కల్పించారాని తెలిపారు.

## స్ఫూర్తి వెల్ఫేర్ నందు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి. వేడుకలు






**మార్కాపురం.నవంబర్ 20 శ్రీ చక్ర:** మార్కాపురం. భగవాన్ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని గురువారం న స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ నందు ప్రత్యేక అవసరాలు కలిగిన 200 మంది విద్యార్థులకు నారాయణ సేవా కార్యక్రమం%శ్రీ% నిర్వహించడం జరిగిందని సత్య సాయి సేవ సమితి కన్వీనర్ రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి ప్రేమకు ప్రతిరూపంగా శాంతికి మారుపేరుగా నిలిచారని తెలిపారు..సత్యసాయి బాబా ను ప్రతి ఒక్కరు అనుసరించి ఆయన కృపకు పాత్రులు కాగలరని తెలిపారు..ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు సుబ్రహ్మణ్యం, శ్రీధర్,స్ఫూర్తి వెల్ఫేర్ ప్రిన్సిపాల్ బాను,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేతేశ్వర దేవస్థానం నందు

అభిషేకం నిర్వహించిన జడ్.పి.టి.సి వెన్నా ఇందిరా




**మార్కాపురం నవంబర్ 20 శ్రీ చక్ర:** మార్కాపురం కార్తీకమాసం పురస్కరించుకుని తర్లుపాడు మండలం కేతగుడిపి శివాలయాన్ని జెడ్.పి.టి.సి వెన్నా ఇందిరా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో శివలింగానికి అభిషేకం చేసి మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ పూజారులు ఆమెకు తీర్థ ప్రసాదలను అందజేశారు. కోరుకున్నా కోరికలు తీర్చే స్వామిని దర్శించుకోని అభిషేకంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక పూజలలో పద్మ , వాణి , పార్వతి , శ్యామల , తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక



**మార్కాపురం నవంబర్ 20 శ్రీ చక్ర:** మార్కాపురం కనిగిరి మండలం కంచర్ల వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిన్న జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14, అండర్ 17 కబడ్డీ పోటీలలో సత్తా చాటిన మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు.. శతవసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం విద్యార్థులు.. వి. మహేష్, ఎం. అజయ్ లు అండర్ 14 లో, ఎం.జస్వంత్ నాయక్, పి.అజయ్ , యం.అభి, మరియు డి. రాజశేఖర్ రెడ్డి లు అండర్ 17 కబడ్డీ ప్రకాశం జిల్లా జట్టుకు ఎంపిక అవడం జరిగినది .. వీరు రేపు కృష్ణాజిల్లా, మచిలీపట్నం నందు జరగబోవు రాష్ట్రస్థాయి అండర్ 14 విభాగం నందు, కర్నూలు జిల్లా నందు జరగబోవు రాష్ట్రస్థాయి అండర్ 17 బాలుర విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారు అని పాఠశాలప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు...జట్టుకు ఎంపిక అయిన విద్యార్థులను..వీరికి శిక్షణ ఇచ్చినవ్యాయామఉపాధ్యాయులు డి.శ్యామల దేవి.. పి.దామోదర్ రెడ్డి.. మరియు కె. ఓబులేసు లను ప్రశ.

## భీమేశ్వరస్వామి సన్నిధిలో ఐజి అశోక్ కుమార్.






ఆలయ మర్యాదలతో స్వాగతం.

**రామచంద్రపురం, నవంబర్ 20( శ్రీచక్ర):** దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి సన్నిధిలో ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ శ్రీ భీమేశ్వర స్వామి,మాణిక్యంబా అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.ఈసందర్భంగా ఆయనకు ఆలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గా భవాని స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు.ఈకార్యక్రమంలో వెంకన్న బాబు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## పేదవానరికి సహాయ పడదాం: డాక్టర్ చప్పిడి



**రామచంద్రపురం, నవంబర్ 20( శ్రీచక్ర):** పేదవారికి సహాయపడాలని ముఖ్యంగా దివ్యాంగుల లాంటి వారిని మనకు తోచినంతలో వారికి సహాయ పడి ఆదుకోవాలని హెల్త్ అవేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .కాకినాడ రూరల్ పరకాలువ గ్రామంలో ఆదరణ సరిగా లేని వాసంశెట్టి వెంకటలక్ష్మి దివ్యాంగురాలికి ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు పాతిక కేజీలు బియ్యంతో పాటు పప్పులు ,నూక ,ఆయిల్ తదితర కిరణ సామాగ్రి అందించడం అందజేశారు . హెల్త్ అవేర్ సభ్యులు కిరణ్ కుమార్ , బాల త్రిపుర సుందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా,ఎంపీటీసీ ఎల్లబోయిన రామకృష్ణ వీరి గురించి తెలియజెయడంతో వెంటనే స్పందించి తిరుపతికి చెందిన హెల్త్ వేర్ సభ్యురాలు సంధ్యారాణి నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగిందన్నారు . కార్యక్రమంలో కౌశిక్ బాల, త్రిపుర సుందరి ,కిరణ్ , మల్లుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఊర చెరువు ను పరిశీలించిన ప్రపంచ బ్యాంక్ బృందం...





**జీలుగుమిల్లి నవంబర్ 20 (శ్రీ చక్ర):** మండలం లోని జీలుగుమిల్లి ఊర చెరువు ఆయకట్టు ను గురువారం ప్రపంచ బ్యాంక్ బృందం పరిశీలించినట్లు మండల వ్యవసాయ శాఖాధికారి కె.గంగాధర్ తెలిపారు.ఈ ఊర చెరువు ఆయకట్టు చెరువు ఆయకట్టు ద్వారా 340 ఎకరాల్లో సంవత్సరానికి రెండు పంటలు పండిస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఆయకట్టు భూములలో పండుతున్న వరి,మొక్కజొన్న, వేరుశనగ, పొగాకు,పామాయిల్ పంటలను పరిశీలించారు. అనంతరం దాట్లవారి గూడెం లోని తయారీ కి సిద్ధంగా ఉన్న జీడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రపంచ బ్యాంక్ బృందం పరిశీలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ శాఖాధికారి గంగాధర్, ఏ ఇ ఇ సురేష్,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లు ఉషా,వజ్రాలరాజు, రైతులు ప్రసాద్, లక్ష్మణ్ ఎఫ్ బి ఓ సభ్యులు పాల్గొన్నారు...

# ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని అమలు చేస్తుంది

ఒక్క ఎన్డీఏ ప్రభుత్వం మాత్రమే-

శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి





**మార్కాపురం. నవంబర్ 20 శ్రీ చక్ర:** మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి గారు తర్లుపాడు మండలం లోని తర్లుపాడు గ్రామంలో సచివాలయం వద్ద రెండో విడత "అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ " పథకం ద్వారా 7000 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ కార్యక్రమం లో పాల్గొన్నారు.మొదటిగా బిగ్ స్క్రీన్ పై భారత ప్రధానమంత్రివర్యులు శ్రీ నరేంద్ర మోడీ గారి మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ప్రసంగాలను అధ్యంతం వీక్షించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ ఇచ్చిన మాట కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో 5000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా మరియు రెండు వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వ వాటాగా వెరసి మొత్తంగా ఏడు వేల రూపాయలు ఈరోజు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగింది అని అన్నారు.మన మార్కాపురం నియోజకవర్గంలో మొత్తం 23965 మంది రైతులకు 32 కోట్ల 7 లక్షల రూపాయలు రెండో విడత అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంలో భాగంగా రైతులకు జమ అయిందని తెలియజేశారు. మొదటి విడత అన్నదాత సుఖీభవ నిధులు ఆగస్టులోనే రైతులు ఖాతాల్లో జమ చేయడం ఇదే మొత్తంలో జమ చేయడం జరిగిందని అన్నారు.సిపి నాయకులు మెడికల్ కాలేజీల ప్రైవేటు అరుణమెడికల్ కాలేజీల ప్రైవేటికరణ అంటూ కోటి సంతకాలు అంటూ రోడ్డున పడి ప్రజలను మభ్యపెడుతున్నారని ఎద్దేవ చేశారు.అప్పటి వైసీపీ ప్రభుత్వంలో మార్కాపురం జిల్లా ఇవ్వనందుకు వైసీపీ నాయకులు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా.. లేక అప్పటి వైసీపీ ప్రభుత్వంలో పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభం చేసినందుకు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా.. లేక మార్కాపురం నియోజకవర్గంలో గ్రీన్ ఫీల్డ్ హైవే దాదాపు 50 కిలోమీటర్లు ఉండాల్సిందని కానీ గత వైసిపి నాయకులు స్వార్థంతో వారి స్వలాభం కోసం దానిని మూడు కిలోమీటర్లకు మాత్రమే నియోజకవర్గానికి పరిమితం చేసి ఒక ఎకరం పొలం గ్రీన్ ఫీల్డ్ హైవే ఉండి ఉంటే 50 లక్షలకు పైగా ధర పలికేదని కానీ దానిని దూరం చేశారని దాదాపు వేలాది రైతులు పొట్ట కొట్టినందుకు కోటి సంతకాల సేకరణ చేస్తున్నారా.. ప్రజలకు స్పష్టం చేయాలని అన్నారు.మొన్న సంభవించిన మొంత తుఫాన్ ప్రభావంతో ఈ ప్రాంతంలో అనేక పంటలు దెబ్బతిన్నాయని కనీసం వైసిపి నాయకులు తుఫాన్ అనంతరం వారిని పలకరించిన పాపాన పోలేదని తాను మరియు అధికారులు ఎటువంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా రేయిం బవళ్ళు శ్రమించామని తుఫాన్ కు దెబ్బతిన్న 8,500 ఎకరాలకు త్వరలోనే రైతులకు నష్టపరిహారం చెల్లించబోతున్నామని అన్నారు. అనంతరం రెండు పంట డ్రోన్ పిచికారి యంత్రాలను ప్రారంభించారు.

# బహిరంగ చర్చకు సిద్దమేనా?

వైసీపీకి కార్మిక శాఖ మంత్రి సుభాష్ సవాల్



**రామచంద్రపురం, నవంబర్ 20( శ్రీచక్ర):** వైసిపి ప్రభుత్వ పాలనలో శెట్టి బలిజలకు జరిగిన అన్యాయంపై బహిరంగ చర్చకు రావాలని ఆ పార్టీ నాయకులకు కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సవాల్ విసిరారు. శెట్టి బలిజల ఆత్మగౌరవాన్ని వైసీపీ అగ్రనేతల కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టి మోకరిల్లిన మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల్ నేడు ఆ సామాజిక వర్గంపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. శెట్టి బలిజలను గౌడ కులంలో చేరుస్తూ వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన జీవోను చంద్రబాబు నాయుడు పాలనలోనే జారీ చేశారంటూ మాజీ మంత్రి చేసిన ఆరోపణలను వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా ఖండించారు. మసిపూసి మారేడు కాయ చేయాలని మాజీమంత్రి ప్రయత్నించిన శెట్టి బలిజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎవరి పాలనలో జీవోలు జారీ చేశారనేది తేదీలతో సహా ఉంటుందనే విషయం తెలియని అజ్ఞాని చెల్లుబోయిన వేణు గోపాల్ అంటూ మంత్రి ధ్వజమెత్తారు. మాజీ మంత్రి చేసిన వ్యాఖ్యలు చూస్తే గురివింద పూస సామెత గుర్తు చేస్తోందంటూ ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో శెట్టి బలిజలకు తీరని ద్రోహం జరుగుతున్న నోరుమెదపని చెల్లు బోయినకు పదవి పోయిన తర్వాత శెట్టి బలిజలంటే ఎక్కడలేని ప్రేమ పుట్టుకు వచ్చిందని ఆయన విమర్శించారు. శెట్టి బలిజల ద్రోహిగా ముద్ర పడిన చెల్లు బోయిన ఆ బురదను తొలగించుకునేందుకు తన పైన ముఖ్య మంత్రి చంద్రబాబు పైన అపవాదులు వేస్తున్నారని వాసంశెట్టి సుభాష్ మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే శెట్టి బలిజ సామాజిక వర్గానికి ప్రాధాన్యత పెరగడాన్ని జాతి ద్రోహి చెల్లుబోయిన సహించలేక అవాకులు చవాకులు మాట్లాడు తున్నారన్నారు. జగన్ వల్ల తాను లబ్ధి పొందానని మాజీ మంత్రి చెప్పడానికి సిగ్గు ఉండాలన్నారు. రాజకీయంగా ఎదగకుండా జగన్ అణగదొక్కితే చంద్రబాబు ,లోకేష్ లు తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించి రాజకీయంగా ఉన్నతి స్థితి కల్పించారన్నారు. తాను ఏ పార్టీలో ఉన్నా శెట్టి బలిజల ఆత్మ గౌరవం కోసమే పోరాటం చేస్తూనే ఉంటాను తప్ప చెల్లుబోయినవేణు మాదిరిగా బోడి మల్లయ్యను కాబోనని వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. శెట్టి బలిజలకు సంబంధించి జారీ అయిన జీవో లపై బహిరంగ చర్చ కు ఏక్షణంలో నైనా సిద్ధమంటూ అందుకు మాజీ మంత్రి కూడ సిద్దంగా ఉండాలని ఆయన సవాల్ చేశారు. కార్తీకవన సమారాధనతో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన శెట్టి బలిజలందరూ ఐక్యం కావడాన్ని చూసి ఓర్వలేక కడుపు మంటతో మాజీ మంత్రి అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మాజీ మంత్రి శెట్టి బలిజ జాతికి బహిరంగ క్షమాపణ చెప్పి తమ తప్పిదాలను అంగీకరిస్తే మంచిదని వాసంశెట్టి సుభాష్ సలహా ఇచ్చారు.

# సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలం.

గ్రంథ పఠనం ద్వారా జ్ఞాన సముపార్జన సాధ్యం .

మంత్రి సుభాష్ తండ్రి సత్యం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి.





**రామచంద్రపురం, నవంబర్ 20( శ్రీచక్ర):** సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలమని, గ్రంథాలయాల వినియోగం ద్వారా పుస్తక పఠనం అలవర్చుకొని విజ్ఞానవంతులు కావాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్థానిక రత్నం పేట హైస్కూల్ ఆవరణలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గ్రంథాలయ అధికారి జి వి వి ఎన్ త్రినాథ్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయ సందర్శన చేయడం, పుస్తక పఠనం ద్వారా మెరుగైన అభివృద్ధి సాధిస్తారని అన్నారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, వాటిని సక్రమంగా వినియోగించు కోవడం ద్వారా సృజనాత్మకత, ఆలోచన ధోరణి పెరుగుతోం దన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని వచ్చే ఏడాదిలోగా పూర్తిచేసి వినియోగంలో తెచ్చేందుకు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. అలాగే రత్నంపేట హైస్కూల్ హెచ్ఎం పద్మావతి విద్యార్థుల కోసం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ ప్రస్తుతం సెల్ ఫోన్లకు బానిసల య్యారని, వాటిని విడిచిపెట్టి పుస్తక పఠనంపై దృష్టి సారించాలన్నారు. ఏ ఎం సి చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు చదువుకునే విద్యార్థులకు ఉపయుక్తమైన సమాచారం దొరుకుతుందన్నారు. డిజిటల్ లైబ్రరీలు, ఈ- లైబ్రరీలు విజ్ఞానానికి బాగా ఉపయోగపడతాయి అన్నారు. రత్నంపేట హై స్కూల్ హెచ్ఎం ఎన్ ఎస్ పద్మావతి, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ ప్రజా గ్రంథాలయ ఉద్యమ రూపశిల్పి అయ్యంగి వెంకట రమణయ్య అప్పట్లోనే గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించి స్థాపించారన్నారు. అనంతరం ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వం పోటీలను నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, వార్డు కౌన్సిలర్ తోట అమ్మాజీ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా





ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులను ఆరా తీసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

సూపర్ స్పెషాలిటీ విభాగంలో ఉన్నా న్యూరాలజీ, యూరాలజీ ఓటి థియేటర్స్ పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి కావాలి

**కర్నూలు, నవంబర్ 20 (శ్రీచక్ర):** వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులను ఆరా తీశారు. గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో క్యాజువాలిటీ ఎమర్జెన్సీ వార్డు, మేల్ ఓపీ, క్రిటికల్ ఎమర్జెన్సీ వార్డు, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, న్యూ డయాగ్నొస్టిక్ బ్లాక్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా క్యాజువాల్టీ ఎమర్జెన్సీ వార్డులో ట్రీట్మెంట్ తీసుకుంటున్న చిన్న కేశవ, కొండయ్య, షేక్ ఫాతిమా, రామచంద్రుడు అనే పేషెంట్ బంధువులతో కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు? ఎపుడు అడ్మిట్ అయ్యారు? ఏ కారణం చేత అడ్మిట్ అయ్యారు? సమయానికి మందులు వేస్తున్నారా? వైద్యులు సరిగా స్పందిస్తున్నారా? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.. ధైర్యంగా ఉండాలని, వైద్యులు బాగా ట్రీట్మెంట్ చేస్తారని, త్వరగా కోలుకుంటారని కలెక్టర్ పేషెంట్ బంధువులకు ధైర్యం చెప్పారు. జనరల్ మెడిసిన్ ఓపీ విభాగాన్ని పరిశీలిస్తూ శీతాకాలం కదా సీజనల్ రోగాలతో ఎవరైనా అడ్మిట్ అవుతున్నారా? ఎక్కువగా ఎలాంటి రోగాలతో అడ్మిట్ అవుతున్నారు? అనే విషయాలను జనరల్ మెడిసిన్ ఓపీ విభాగం వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. మేల్ ఓపీ ని పరిశీలిస్తూ కలెక్టర్ డాక్టర్ లతో మాట్లాడుతూ అడ్మిట్ అయిన పేషెంట్ కేస్ షీట్ వివరాలు సరిగా రాయాలన్నారు. పేషెంట్లకు సంబంధించిన రిజిస్టర్, రోగ నిర్ధారణ (డయాగ్నోసిస్) ఐపి నెంబర్లు ఎంట్రీలు సరిగా చేయడం లేదని, ఎంట్రీలు సక్రమంగా చేయాలని కలెక్టర్ సంబంధించిన ఆర్థో విభాగపు వైద్యులను ఆదేశించారు. వైద్యులు ఓపి రిజిస్టర్ లను ప్రత్యేకంగా పెట్టుకొని పేషెంట్ ల వివరాలతో పాటు రోగ నిర్ధారణ (డయాగ్నోసిస్) వివరాలు కూడా రాయాలని తద్వారా ఏ కేసులు ఎక్కువగా వస్తున్నాయనే వివరాలు తెలుస్తాయన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఉన్న టాయిలెట్ లను మరమ్మతులు చేయించేందుకు ఎస్టిమేట్ లను సిద్ధం చేసి ఫైల్ పంపించాలని కలెక్టర్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ను ఆదేశించారు.. సూపర్ స్పెషాలిటీ విభాగంలో ఉన్న న్యూరాలజీ, యూరాలజీ ఓటి థియేటర్స్ పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. అదే విధంగా స్క్రాప్ చాలా ఎక్కువగా ఉందని శుభ్రం చేసుకోకుండా ఎందుకు ఇలాగే పెట్టారని, వీటి ద్వారా ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. స్క్రాప్ మొత్తం నెల లోపల తీసివేసి శుభ్రంగా పెట్టాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు.. డయాగ్నొస్టిక్ బ్లాక్ లోని సిటీ స్కాన్ రూమ్ ను పరిశీలిస్తూ వివరాలను కలెక్టర్ సూపరి%శీ%టెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు సమయపాలన, ఎఫ్ఆర్ఎస్ కు సంబంధించిన వివరాలు గురించి, న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ లోని ఉన్న క్రిటికల్ కేర్ బ్లాక్ పనుల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులతో ఆరా తీశారు. అనంతరం కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థినుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు..వారితో ప్రత్యేకంగా మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ వారితో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరి%శీ%టెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరి%శీ%టెండెంట్ లక్ష్మీ బాయ్, అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డుల మీద రికార్డ్ సృష్టిస్తోన్న వెండి ధర..

# దీపావళి నాటికి కిలో ఎంతకు చేరుకుంటుందో తెలిస్తే షాక్..



బంగారం తర్వాత ఎక్కువగా కొనడానికి ఆసక్తిని చూపించే లోహం వెండి. కొన్ని సంవత్సరాల క్రితం వరకూ వెండి చాలా సాధారణంగా ఉపయోగించబడేది.. అయితే ఇప్పుడు వెండిని వివిధ రకాలుగా ఉపయోగిస్తున్నారు. వెండి కరెన్సీగా, ఆభరణాల తయారీలో, కొన్ని పారిశ్రామిక ప్రక్రియలలో ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ముదుపరులు వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెండి ధరలు చుక్కలను తాకుతూ నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. వెండి ధర కిలో ఇప్పుడు లక్ష దాటింది. అయితే దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరగవచ్చుని.. దాదాపు రూ. లక్ష 30 వేలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ రోజుల్లో వెండి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. నిరంతరం రికార్డులను బద్దలు కొడుతున్న వెండి ధరలు.. ఇప్పుడు కొత్త శిఖరాల వైపు కదులుతున్నాయి. ఈ దీపావళి నాటికి వెండి ధర కిలోకు రూ.1.30 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ అంచనా పెట్టుబడిదారులకే కాదు, సామాన్యులకు కూడా పెద్ద సంకేతం. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి వరకు వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర రూ. 1 లక్ష 25 వేల నుంచి రూ. 1 లక్ష 30 వేలకు పెరగవచ్చు. దీనికి ప్రపంచ మార్కెట్లో సాంకేతిక పురోగతి అతిపెద్ద కారణమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు %వి%37 స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన కారణం అంతేకాదు అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం పారిశ్రామిక డిమాండ్‌ను పెంచింది. క్లీన్ ఎనర్జీ, 5% టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు (%జుఎ%లు) వంటి పారిశ్రామిక రంగాలలో వెండిని 53-56% వరకు ఉపయోగిస్తున్నారు. దీని కారణంగా వెండికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.

### బంగారం-వెండి నిష్పత్తి ప్రభావం

ప్రస్తుతం బంగారం వెండి నిష్పత్తి 91కి దగ్గరగా ఉందని,.. బంగారంతో పోలిస్తే వెండి ఇప్పటికీ పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉందని ఇది చూపిస్తుందని అజయ్ కేడియా అన్నారు. చారిత్రాత్మకంగా ఈ నిష్పత్తి అరుదుగా 90 కంటే ఎక్కువగా ఉంది. అది తగ్గినప్పుడు, వెండి ధరలు పెరుగుతాయి. సిల్వర్ ఇన్స్టిట్యూట్ ఇటీవల నివేదిక ప్రకారం వెండి సరఫరా తగ్గడంతో పాటు రోజు రోజుకీ వెండికి డిమాండ్ పెరుగడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం. మరోవైపు డిమాండ్ కు తగ్గట్లుగా వెండి సప్లయి లేదు.. ఈ కారణంగా వెండి లోటులో ఉన్న ఐదవ సంవత్సరం ఇది. ఈ లోటు వెండి ధరలను మరింత పెంచింది. వనవాస సమయంలో పాండవులు నిర్మించిన శివాలయాలు.. ఎక్కడ ఉన్నాయంటే.. ఈ ఫోటోలో మీరు మొదట చూసిన చిత్రం మీ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది సమయం విలువ తెలియని వ్యక్తి జీవితం వ్యర్థం అంటున్న విదుర నీతి మెట్ల కింద టాయిలెట్ ఉంటే.. నివారణ చర్యలు ఏమిటంటే.. పెరుగుతున్న పెట్టుబడి ఆసక్తి వెండిలో పెట్టుబడులను ప్రోత్సహించడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (%జుఖీ%లు) ముఖ్యమైన పాత్ర పోషించాయి. గతంలో ధన్ తేరస్ లేదా అక్షయ తృతీయ వంటి సందర్భాలలో మాత్రమే వెండిని కొనుగోలు చేసేవారు.. అయితే ఇప్పుడు ప్రజలు వెండిని మంచి పెట్టుబడిగా చూస్తున్నారు. డిజిటల్ వెండి ,ల ద్వారా తక్కువ మొత్తంలో చిన్న పెట్టుబడిదారులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా వెండిని మల్టీ-అసెట్ ఫండ్లలో చేర్చడం ప్రారంభించాయి. ఇది వెండి పెట్టుబడి విషయంలో ప్రజాదరణను పెంచింది.

### భవిష్యత్తు గురించిన అంచనా ఏమిటి?

ఈ ఏడాది చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి వెండి ధర కిలోకి రూ.1.30 లక్షలకు చేరుకోవచ్చని కేడియా అంటున్నారు. గత 60 రోజుల్లో వెండి 24% రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరా లేకపోవడం, పెట్టుబడిదారులలో ఆసక్తి పెరుగుతున్న కారణంగా.. వెండి ధరల్లో ఈ పెరుగుదల కొనసాగే అవకాశం ఉంది. అదే సమయంలో బంగారం కంటే వెండి రాబడికి మంచి ఎంపికగా పరిగణించబడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తుంటే.. వెండి ధరలపై దృష్టి పెట్టండి. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే వెండి ధర.. దాని రికార్డ్ ని అదే బీట్ చేసే స్టేజ్ కి చేరుకుంటుందని మార్కెటింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇది రికార్డుల తర్వాత రికార్డులను సృష్టించగలదు.

# కుర్రాళ్ల కలల బైక్‌పై రూ.45 వేల తగ్గింపు..!

# బైక్ కొనలానుకుంటున్న వారికి ఇదే మంచి ఛాన్స్



కవాసకి మోటార్‌సైకిల్స్‌పై భారీ తగ్గింపులను ప్రకటించింది. జూన్ 2025 వరకు, నింజా 500, 900, ఎలిమినేటర్ వంటి బైక్‌లపై రూ.45,000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఆఫర్ నగరాలు, డీలర్‌షిప్‌లను బట్టి మారవచ్చు. వివరాల కోసం మీ దగ్గరి కవాసకి డీలర్‌ను సంప్రదించండి. కుర్రకారు స్పోర్ట్స్ బైకులంటే పడిచస్తారు. వాటిని రోడ్లపై రైయ్ రైమ్ మంటూ పరుగులు పెట్టించాలని కలలు కంటూ ఉంటారు. కానీ, ప్రస్తుతం బైక్‌లు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దాంతో చాలా మంది కుర్రాళ్ల బైక్ కల కలగానే ఉండిపోతుంది. అలాంటి వారికోసమే అన్నట్లు.. ఓ స్పోర్ట్స్ బైక్ కంపెనీ భారీ ఆఫర్‌తో ముందుకొచ్చింది. కవాసకి ఇప్పుడు దేశంలోని తన ప్రసిద్ధ బైక్ లైనప్‌పై డిస్కౌంట్లను ప్రకటించింది. నింజా 500, 900, ఎలిమినేటర్, మరిన్నింటిపై రూ. 45,000 విలువైన డిస్కౌంట్లను పొందవచ్చు. అయితే ఈ ఆఫర్ లభ్యత, నగరం, డీలర్‌షిప్‌కు భిన్నంగా ఉండవచ్చు.

### కవాసకి నింజా 500

జూన్ 2025 లో కవాసకి నింజా 500 పై రూ.45,000 వరకు తగ్గింపు లభిస్తుంది. ఇందులో 451%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది, ఇది 45.4 %, 43.6 చీఎ% టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రూ.5.29 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు లభిస్తుంది.

### కవాసక్గి 900

కవాసకి ప్రస్తుతం 900 పై రూ.40,000 వరకు తగ్గింపును అందిస్తోంది. దీని ప్రారంభ ధర రూ.9.52 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ సూపర్‌నేక్డ్ మోటార్‌సైకిల్ 948% లిక్విడ్-కూల్డ్, ఇన్‌లైన్-ఫోర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 125 98.6% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

### కవాసకి నింజా 650

కవాసకి నింజా 650 బైక్ 649%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్ తో పనిచేస్తుంది, ఇది 68% పవర్, 64% టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 7.27 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుండి లభిస్తుంది.

### కవాసకి వెర్సిస్ 650


జూన్'25లో కవాసకి వెర్సిస్ 650 రూ.20,000 వరకు ఆఫర్‌లను అందుకుంటుంది. ఇది 649%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది, ఇది 68% , 61% టార్క్‌ను అందిస్తుంది. దీని ప్రారంభ ధర రూ.7.93 లక్షలు (ఎక్స్-షోరూమ్).

### కవాసకి ఎలిమినేటర్


కవాసకి ఎలిమినేటర్ 451%, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 5.62 లక్షలు (ఎక్స్-షోరూమ్) బయటకు నెట్టగలదు. కవాసకి ప్రస్తుతం జూన్ 2025లో ఎలిమినేటర్‌పై రూ.20,000 వరకు తగ్గింపును అందిస్తోంది.


# భూమికి 400 అడుగుల ఎత్తులో విజయ్ మాల్యా ఇల్లు.. హౌస్ ఖరీదు ఎంతో తెలుసా?











దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మంది ఈ విలాసవంతమైన టవర్‌లో నివసిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు.. బెంగళూరులోని యుబి సిటీలో ఉన్న కింగ్‌ఫిషర్ టవర్‌లోని 34వ అంతస్తులో ఉన్న రెండంతస్తుల పెంట్‌హౌస్ బహుశా చాలా మంది ఊహలకు అందనిది. ఈ బంగ్లా భూమి నుండి 400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ స్కై-విల్లాలో స్విమ్మింగ్ పూల్, ప్రైవేట్ హెలిప్యాడ్, 360-డిగ్రీల కోణంలో చూడవచ్చు. అలాగే అనేక అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ విల్లా విజయ్ మాల్యాకు చెందినది. బెంగళూరులోని యుబి సిటీలో ఉన్న కింగ్‌ఫిషర్ టవర్‌లోని 34వ అంతస్తులో ఉన్న రెండంతస్తుల పెంట్‌హౌస్ బహుశా చాలా మంది ఊహలకు అందనిది. ఈ బంగ్లా భూమి నుండి 400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ స్కై-విల్లాలో స్విమ్మింగ్ పూల్, ప్రైవేట్ హెలిప్యాడ్, 360-డిగ్రీల కోణంలో చూడవచ్చు. అలాగే అనేక అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ విల్లా విజయ్ మాల్యాకు చెందినది.


కింగ్‌ఫిషర్ టవర్ 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మొత్తం 33 అంతస్తులు, 81 అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉంది. మాలియా పై అంతస్తులో తెల్లటి పెంట్‌హౌస్‌ను నిర్మించింది. ఆ బంగ్లా దాదాపు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కానీ అతను ఈ ఇంట్లో ఒక్కరోజు కూడా ఉండలేకపోయాడు. కింగ్‌ఫిషర్ టవర్ 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మొత్తం 33 అంతస్తులు, 81 అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉంది. మాలియా పై అంతస్తులో తెల్లటి పెంట్‌హౌస్‌ను నిర్మించింది. ఆ బంగ్లా దాదాపు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. మాలియా దానిని తన ఇష్టానుసారం నిర్మించుకుంది.కానీ అతను ఈ ఇంట్లో ఒక్కరోజు కూడా ఉండలేకపోయాడు.

విజయ్ మాల్యా ఎన్నో కలలతో ఈ బంగ్లాను నిర్మించుకున్నాడు. ఈ బంగ్లాను నిర్మించిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ సంస్థ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ ప్రకారం.. 33 అంతస్తుల భవనం పైన ఇంత పెద్ద పెంట్ హౌస్ నిర్మించడం ఒక సవాలు. విజయ్ మాల్యా ఎన్నో కలలతో ఈ బంగ్లాను నిర్మించుకున్నాడు. ఈ బంగ్లాను నిర్మించిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ సంస్థ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ ప్రకారం.. 33 అంతస్తుల భవనం పైన ఇంత పెద్ద పెంట్ హౌస్ నిర్మించడం ఒక సవాలు.

దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మంది ఈ విలాసవంతమైన టవర్‌లో నివసిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు చేశారు. ప్రతి అపార్ట్‌మెంట్ సుమారు 8000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కనీస ధర రూ. 20 కోట్లు. దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మందిఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు చేశారు. ప్రతి అపార్ట్‌మెంట్ సుమారు 8000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కనీస ధర రూ. 20 కోట్లు.

ఈ పెంట్ హౌస్ ఖరీదు దాదాపు 20 మిలియన్లు (లేదా దాదాపు రూ.170 కోట్లు ఉంటుందని అంచనా). కానీ విజయ్ మాల్యాకు అక్కడ ఒక్కరోజు కూడా ఉండే అవకాశం రాలేదు. కోట్లాది రూపాయల కుంభకోణంలో చిక్కుకున్న విజయ్ మాల్యా లండన్ పారిపోయాడు. అతను తన కొడుకు, కోడలితో కలిసి అక్కడే నివసిస్తున్నాడు. ఈ పెంట్ హౌస్ ఖరీదు దాదాపు %వి%20 మిలియన్లు (లేదా దాదాపు రూ.170 కోట్లు ఉంటుందని అంచనా). కానీ విజయ్ మాల్యాకు అక్కడ ఒక్కరోజు కూడా ఉండే అవకాశం రాలేదు. కోట్లాది రూపాయల కుంభకోణంలో చిక్కుకున్న విజయ్ మాల్యా లండన్ పారిపోయాడు. అతను తన కొడుకు, కోడలితో కలిసి అక్కడే నివసిస్తున్నాడు.

## పైసా పెట్టుబడి అక్కర్లేకుండానే నెలకు రూ.1 లక్ష సంపాదించే మార్గం! ఎలాగో ఇప్పుడో తెలుసుకోండి..



ఖాళీ స్థలం లేదా ఇంటి పైకప్పును మొబైల్ టవర్లకు లీజుకు ఇవ్వడం ద్వారా నెలకు లక్ష రూపాయలు సంపాదించుకోవచ్చు. 2000 చదరపు అడుగుల స్థలం లేదా 500 చదరపు అడుగుల ఇంటి పైకప్పు సరిపోతుంది. జీటీఎల్, ఇండస్ టవర్స్ వంటి కంపెనీలను సంప్రదించి, టవర్ ఏర్పాటుకు కావాల్సిన నిబంధనలను తెలుసుకోవచ్చు. చాలా మందికి బిజినెస్ చేయాలనే ఆలోచన ఉంటుంది. కానీ, వందలో 90 మందికి ఉండే సమస్య పెట్టుబడి. మంచి ప్లాన్, మంచి ఐడియా, బిజినెస్ చేయగల నైపుణ్యం ఉన్నప్పటికీ.. పెట్టుబడికి డబ్బులు లేక వెనకడుగు వేస్తుంటారు. అయితే.. అలాంటి వారికి ఒక అదిరిపోయే విషయం. అదేంటంటే.. పైసా పెట్టుబడి లేకుండా నెలకు లక్ష రూపాయాలు ఇంట్లో కూర్చోని సంపాదించుకోవచ్చు. అయితే అందుకోసం.. మీకు కొంత ఖాళీ స్థలం ఉండాలి. అది కూడా ఎకరాకలకు ఎకరాలు కాదు.. జస్ట్ 2000 చదరపు అడుగులు ఉంటే చాలు. భూమి లేకపోయినా.. ఇంటిపైన 500 చదరపు అడుగులు ఉన్నా సరిపోతుంది. ఏం లేదంటి.. మొబైల్ టవర్ల ఏర్పాటుకు మీ స్థలాన్ని, ఇంటిపై భాగాన్ని లీజ్‌కు ఇచ్చి.. నెలా నెలా డబ్బు సంపాదించుకోవచ్చు. అందుకోసం నేరుగా ఈ టవర్లు ఏర్పాటు చేసే కంపెనీలను మనం సంప్రదించవచ్చు. మొబైల్ టవర్లు ఇన్‌స్టాల్ చేసి నిర్వహణ బాధ్యతలు చూసే కంపెనీలు జీటీఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, ఇండస్ టవర్స్, మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్, హెచ్ఎఫ్‌సీఎల్, టాటా కమ్యూనికేషన్స్, టాటా టెలిసర్వీసెస్, తేజస్ వంటి కంపెనీలను సంప్రదిస్తే వాళ్లే టవర్ ఏర్పాటు చేసి.. నెలకు ఇంత రెంట్ మనకు చెల్లిస్తారు. జియో, ఎయిర్‌టెల్ సహా ఇతర కంపెనీలు కూడా సొంతంగా టవర్లు ఏర్పాటు చేస్తున్నాయి. మొబైల్ టవర్ ఏర్పాటు ఏం కావాలంటే..? టవర్ ఏర్పాటుకు కనీసం 2000 చదరపు అడుగుల స్థలం ఉండాలి. బిల్డింగ్ పైన అయితే 500 చదరపు అడుగులు ఉండాలి. ఖాళీ స్థలంపై ఎలాంటి లోన్ ఉండొద్దు. బిల్డింగ్ పైభాగంలో టవర్ ఏర్పాటు చేయాలనుకుంటే స్ట్రక్చరల్ సేఫ్టీ సర్టిఫికెట్ ఉండాలి. ఆసుపత్రులు, పాఠశాలలు పక్కన ఉండకూడదు. వాటికి 100 మీటర్ల దూరంలో ఉంటేనే అనుమతిస్తారు. టవర్ ఇన్‌స్టాలేషన్ కంపెనీలను సంప్రదించి టవర్లను మీ స్థలంలో ఇన్‌స్టాల్ చేసేందుకు ఆహ్వానించవచ్చు. ఆన్‌లైన్ ద్వారానూ సంప్రదించవచ్చు. కొన్నిసార్లు తమ సేవలను విస్తరించే క్రమంలో టెలికాం సర్వీస్ ప్రొవైడర్లే మిమ్మల్నే సంప్రదించవచ్చు. ఇన్‌స్టాలేషన్‌కు ముందే మీ స్థలం రేడియో ఫ్రీక్వెన్సీకి అనుకూలమా లేదో చూస్తారు

# ఎంఎస్ఎంఈలకు మరింత చేయూత



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ... ఈయూతో త్వరలోనే ఎఫ్‌టీఏ : కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ బెర్న్ (స్విట్జర్లాండ్): సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ ఉత్పత్తులు ఎగుమతి చేయాలంటే అందుకు అయ్యే పూర్తి రిజిస్ట్రేషన్ చార్జీలు భరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ పర్యటలో ఉన్న కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్ గోయెల్ ఈ విషయం వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువస్తామన్నారు. ఈ పథకం ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం)లో భాగంగా ఉంటుందన్నారు. ఎగుమతుల రంగంలో ఉన్న దేశీయ కంపెనీలు విలువ జోడింపు, తమ బ్రాండ్ల ప్రచారంపై దృష్టి పెట్టాలని గోయెల్ కోరారు. ఈయూతో వాణిజ్య ఒప్పందం: స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం యూరోపియన్ యూనియన్ దేశాలతో జరుగుతున్న చర్చలు ఏడాది లేదా ఏడాదిన్నరలో ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని గోయెల్ తెలిపారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే భారత-ఈయూ వాణిజ్యం ఆటుపోట్లు లేకుండా స్థిరంగా వృద్ధి సాధిస్తుందన్నారు. బ్రిటన్, యూఏఈలతో కుదుర్చుకున్న తరహాలోనే ఇతర దేశాలతోనూ ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నట్టు వెల్లడించారు. భారత్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు స్విట్జర్లాండ్ కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేసేందుకూ సిద్దంగా ఉన్నట్టు తెలిపారు.ఎంఎస్ఎంఈలకు మరింత చేయూత

# మార్కెట్లో లాభాల స్వీకరణ



దేశీయ స్టాక్ మార్కెట్లో నాలుగు రోజుల వరుస ర్యాలీకి అడ్డుకట్ట పడింది. మదుపరులు బ్యాంకింగ్, ఇంధన రంగ షేర్లలో లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో ప్రామాణిక సూచీలు మిశ్రమంగా ముగిశాయి. మంగళవారం లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. ఉదయంసెషన్‌లో 235 పాయింట్ల వరకు ఎగబాకింది. అయితే, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫసీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాల కారణంగా సూచీలపై ఒత్తిడి పెరిగింది. ఒక దశలో 205 పాయింట్ల వరకు క్షీణించిన సెన్సెక్స్.. ఐటీ షేర్లలో కొనుగోళ్లతో చివరికి 53.49 పాయింట్ల నష్టంతో 82,391.72 వద్ద ముగిసింది. నిఫ్టీ మా త్రం ఒక పాయింటు పెరిగి 25,104.25 వద్ద స్థిరపడింది. 13నెలల కనిష్ఠానికి ఈక్విటీ ఫండ్లలోకి పెట్టుబడులు గత నెలలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు 13 నెలల కనిష్ఠ స్థాయి రూ.19,013 కోట్లకు తగ్గాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో లార్జ్‌క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఫండ్లలోకి పెట్టుబడుల ప్రవాహం తగ్గడం ఇందుకు ప్రధాన కారణం. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫీ) డేటా ప్రకారం.. ఈక్విటీ ఫండ్లలోకి నిధులు తగ్గడం వరుసగా ఇది ఐదో నెల. అంతేకాదు, ఈ ఏప్రిల్‌లో వచ్చిన రూ.24,269 కోట్ల పెట్టుబడులతో పోలిస్తే గత నెలలో 22 శాతం తగ్గుదల నమోదైంది.

## చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..

## సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు




ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సమస్య తలెత్తింది. మధ్యాహ్నం 3:15కి సమస్య గరిష్ఠ స్థాయికి చేరింది. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఏదైనా ప్రశ్నలు వేయగా దాన్ని స్వీకరించేందుకు చాట్ జీపీటీ నిరాకరిస్తోందని, ప్రశ్న తీసుకున్నా త్వరగా స్పందించడం లేదని యూజర్లు పేర్కొంటున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటి వరకూ వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చినట్లు డౌన్‌డిటెక్టర్ తెలిపింది. 'చాట్ జీపీటీ డౌన్' అంటూ యూజర్లు ఎక్స్‌లో పోస్టులు పెడుతున్నారు. దేశంలో 88శాతం మంది వెబ్ సైట్ ద్వారా చాట్ జీపీటీ వినియోగించే వాళ్లు ఫిర్యాదు చేయగా, 8 శాతం మంది మొబైల్ అప్లికేషన్ ఉపయోగించే యూజర్లు ఫిర్యాదు చేశారు. 2022 చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పని చేసే చాట్‌జీపీటీని ఓపెన్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బోట్ సాయంతో యూజర్లు తమకు అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని సెకన్లలోనే అందుకోవచ్చు. ఎలాంటి క్లిష్ట ప్రశ్నకైన ఇది అలవోకగా సమాధానం చెబుతుండటంతో చాలా మంది దీన్ని వాడేందుకు మక్కువ చూపుతున్నారు.

# ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల కల సాకారమయ్యేనా



"నేను అధికారంలోకి వచ్చాక.. చాయ్ తాగినంత సేపట్లో మిమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తా" హన్మకొండ ఏకశిలా పార్కు వద్ద ఆందోళన చేస్తున్న సర్వ శిక్షా అభియాన్ (ఎస్‌ఎస్‌ఏ) ఉద్యోగులతో గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి అన్న మాటలివి. ఆయన సీఎం అయ్యాక ఇన్నాళ్లకైనా ఆ హామీలపై దృష్టి సారిస్తారా? రాష్ట్రంలో దాదాపు ఇరవై వేల మంది సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు ఇరవై ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. మండల వనరుల కేంద్రం, భవిత కేంద్రాల్లో, పాఠశాల స్థాయిలోని కేజీబీవీల్లో, డీపీఓ కార్యాలయంలో ఇలా పలు శాఖల్లో వీరు విధులు నిర్వర్తిస్తున్నారు. పది, ఇంటర్ ఫలితాల్లో గురుకుల పాఠశాలలతో సమానంగా కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. ఇందులో ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల తోడ్పాటు ఎనలేనిది. గత సమ్మె సమయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీతో ఏ ప్రయోజనమూ సాధించకుండానే ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు సమ్మెను విరమించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడచినా ప్రభుత్వం స్పందించకపోవడంతో గత డిసెంబర్‌లో వారు మళ్లీ సమ్మెకు దిగారు. మొత్తంగా 28 రోజులు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వ పెద్దల హామీతో, విద్యార్థుల పరీక్షలనూ దృష్టిలో ఉంచుకొని మళ్లీ సమ్మెను విరమించారు. గతంలో హామీ ఇచ్చినట్టుగా... 'ఎస్‌ఎస్‌ఏ ఆర్థిక సంబంధ అంశాలు క్యాబినెట్ సబ్ కమిటీకి అప్పగింత, టర్మినేషన్ విధానం రద్దు, 28 రోజుల సమ్మె కాలపు పూర్తి వేతనం చెల్లింపు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లకు పూర్తి ఏడాది వేతనం చెల్లింపు, ప్రతి సంవత్సరం 20 శాతం జీతాల పెంపుతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఏడాదికి పురుషులకు 22, మహిళలకు 27 సీఎల్స్, ఆప్షనల్ హాలిడేస్, అనారోగ్య పరిస్థితుల్లో వేతనంతో కూడిన సెలవులు, చైల్డ్ కేర్ లీవ్స్, రెసిడెన్షియల్ క్లస్టర్ల పెంపు' వంటి డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలన్నప్పుడు కొన్ని సాంకేతిక, న్యాయపరమైన అడ్డంకులు రావచ్చు. ఇప్పటివరకు ఎస్‌ఎస్‌ఏలో రెగ్యులర్ ఉద్యోగులంటూ ఎవరూ లేరు కాబట్టి వీరికి అలాంటి అడ్డంకులేవి రావు. రాతపరీక్ష, మెరిట్, రోస్టర్ ప్రకారమే వీరు భర్తీ అయ్యారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలతో (206 సంఘాలు)ఏర్పడిన టీజీఈ జేఏసీలో సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు కూడా భాగంగా ఉన్నారు. జేఏసీ 57 డిమాండ్లలో వారి డిమాండ్లు కూడా ఉన్నాయి. జేఏసీ డిమాండ్లపై ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటవడం సంతోషకరం. ఇప్పటికైనా వారు మా జేఏసీ డిమాండ్లను పరిశీలించి, మాకు సత్వర న్యాయం చేయాలి.

# జాతికిబాట పైడిమర్రి ప్రతిజ్ఞ



జాతీయ గీతం, జాతీయ గేయాలను ఎవరు రచించారని విద్యార్థులనడిగితే.. ఠక్కున సమాధానం చెప్తారు. ఆ రచయితలకు చరిత్రలో సముచిత స్థానం లభించింది. 'ప్రతిజ్ఞ' రచయిత ఎవరని అడిగితే మాత్రం కొందరే సమాధానం చెప్తారు! జూన్ 10, 1916లో నల్లగొండ జిల్లా అన్నెపర్తి గ్రామంలో పైడిమర్రి వెంకటసుబ్బారావు జన్మించారు. పలు భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి.. వెట్టిచాకిరి, భూస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా పలు రచనలు చేశారు. ఆయన తన 18వ ఏటనే 'కాలభైరవుడు' కలం పేరుతో ఓ నవల రాశారు. 'ఉషస్సు కథలు' కథా సంపుటిని రచించారు. దేవదత్తుడు, తులసీదాస్, త్యాగరాజు మొదలైన పద్యకావ్యాలు, బ్రహ్మచర్యం, గృహస్థ జీవితం, స్త్రీధర్మం, ఫిరదౌసి, శ్రీమతి అనే నాటకాలు రాశారు. అనేక అనువాద రచనలూ చేశారు. 1945–46సంవత్సరాల్లో నల్లగొండలో నిర్వహించిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభల్లో ప్రముఖ పాత్ర వహించారు. ప్రతిజ్ఞను పైడిమర్రి 1962లో రచించారు. దాన్ని చదివి ఉప్పొంగిపోయిన సాహితీవేత్త తెన్నేటి విశ్వనాథం, నాటి విద్యాశాఖ మంత్రి పీవీజీ రాజు దృష్టికి తీసుకెళ్లారు. తరువాత బెంగళూరులో నిర్వహించిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశంలో ఈ రచనను జాతీయ ప్రతిజ్ఞగా ఆమోదించారు. 'భారతదేశం నా మాతృభూమి..' అంటూ సాగే ప్రతిజ్ఞ (జనవరి 26, 1965 నుంచి) దేశంలోని ప్రతి పాఠశాలలో రేపటి పౌరుల గుండెల నిండా దేశభక్తిని పాదుకొల్పుతున్నది. పైడిమర్రి పేరు అంతగా ప్రాచుర్యంలో లేకపోవడం పెద్ద చారిత్రక తప్పిదంగా నేటితరం రచయితలు, మేధావులు గుర్తించారు. ఎలికట్టి శంకర్రావు 2011లో 'ప్రతిజ్ఞ పదశిల్పి పైడిమర్రి' అనే పేరుతో ప్రత్యేక సంచికను ప్రచురించారు. అంతకుముందు ఇదే పేరుతో ఆంధ్రజ్యోతి దినపత్రిక ఓ వ్యాసాన్ని ప్రచురించింది. పైడిమర్రి జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని జన విజ్ఞాన వేదిక డిమాండ్ చేసింది. ఫలితంగా 6వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో పైడిమర్రి జీవిత చరిత్రను పొందుపర్చారు. పైడిమర్రి జీవిత చరిత్రను ఎం.రాంప్రదీప్ తెలుగులో 'భారతదేశం నా మాతృభూమి' పేరుతోనూ, ఆంగ్లంలో 'ది ఫర్గాటెన్ పేట్రియాట్' పేరిట ప్రచురించారు. పైడిమర్రి విగ్రహాన్ని ఆయన స్వగ్రామంలో ఏర్పాటు చేయిస్తామని ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా 2016లో తెలంగాణ సాహితీవేత్తలు ప్రకటించారు. కానీ అది నేటికీ కార్యరూపం దాల్చకపోవడం విచారకరం. దేశానికి 'ప్రతిజ్ఞ'ను అందించిన పైడిమర్రిని సముచితంగా గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పాలను ఇలా మరిగిస్తే.. ఆరోగ్యానికి ముప్పు తప్పదు..



నేటి కాలంలో ప్రజలు తమ ఇళ్లలో రాగి, ఇత్తడి వంటి అనేక రకాల లోహ పాత్రలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అయితే, పొరపాటున కూడా ఈ పాత్రలలో పాలు మరిగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పాలు విషపూరితంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. పాలను ఏ పాత్రలలో మరిగించడం ప్రమాదకరమో, ఏ పాత్రలలో మరిగించడం సురక్షితమో ఇప్పుడు తెలుసుకుందాం..

**రాగి పాత్రలు**

రాగి పాత్రలో నిల్వ చేసిన నీరు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ పాలు లేదా పాల ఉత్పత్తులను పొరపాటున కూడా రాగి పాత్రలో ఉడికించకూడదు లేదా నిల్వ చేయకూడదు. పాలను రాగిలో వేడి చేసిన వెంటనే, అది పాలలో కరగడం ప్రారంభమవుతుంది. దీనివల్ల పాలు విషపూరితంగా మారుతాయి.

**ఇత్తడి పాత్రలు**

ఇత్తడి పాత్రలు చాలా మందికి సంప్రదాయంగా ఇష్టమైనవే. కానీ ఇందులో లోపలి పొర (టిన్ లైనింగ్) లేకపోతే, దాని లోహం నేరుగా పాలతో రియాక్ట్ అవుతుంది. దీని వల్ల పాలు త్వరగా పాడవుతాయి. ఆరోగ్యానికి హానికరంగా మారుతాయి.

**అల్యూమినియం పాత్రలు**

అల్యూమినియం పాత్రలు రోజువారీ వంటలో ఎక్కువగా వాడతారు. కానీ ఇందులో ఎక్కువసేపు పాలు మరిగిస్తే అల్యూమినియం పాలలోకి చేరి అది తినేవారికి నెమ్మదిగా నష్టాన్ని కలిగిస్తుంది.

**నాణ్యత లేని స్టీల్ పాత్రలు**


చౌకగా దొరికే స్టీల్ పాత్రలు ఫుడ్ గ్రేడ్ కాకపోతే అందులో ఉండే లోహాలు వేడికి లొంగి పాలలోకి కలిసే ప్రమాదం ఉంది. దీని వల్ల పాలు విషపూరితంగా మారుతాయి.

**గాజు పాత్రలు**

గాజు రసాయనాలతో రియాక్ట్ కావు. అందుకే గాజు పాత్రలలో పాలను ఉడికించడం పూర్తిగా సురక్షితం. కానీ గాజు పగిలే అవకాశం ఎక్కువగా ఉండటం వల్ల జాగ్రత్తగా వాడాలి.

# పదకొండేళ్లుగా పరిగెడుతున్న పురోగతి

మన దేశ ఆర్థిక వ్యవస్థ 2014కి ముందు నత్తనడక నడిచేది. సరైన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోయేవి. ఎక్కడ చూసినా అవినీతి, దిగజారిన శాంతిభద్రతలు, నిర్భయ వంటి ఘటనలు, నక్సల్స్ విధ్వంసం, కశ్మీర్‌లో రాళ్ల దాడులు, తెలుగు రాష్ట్రాల్లో విభజన చిచ్చుతో మంటలు. 2025 నాటికిమన దేశం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. ఆరోగ్య, సాంకేతిక విద్యలో ప్రపంచస్థాయి ఇన్‌స్టిట్యూట్స్ వెలిశాయి. పరిశ్రమలు, పెట్టుబడులు వెల్లువలా వచ్చిపడ్డాయి. అవినీతి తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా అద్భుతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి జరిగింది. కశ్మీర్ సమస్య, అయోధ్య సమస్యలు పరిష్కారమయ్యాయి. నక్సల్ ఉద్యమం చివరి దశకు చేరింది. విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తున్నది. ఆశల్లేని స్థితి నుంచి జీవం పోసి పరుగులు పెట్టించే శక్తి వల్లనే గత పదకొండేళ్లలో ఈ మార్పు సాధ్యమైంది. ఆ శక్తి ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ). దేశంలో ఎన్డీఏ పాలనకు 11 ఏళ్లు పూర్తవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2014–18 మధ్య ఎన్డీఏ పాలనలో పోలవరం ప్రాజెక్టు ఊహించని పురోగతి సాధించింది. 2019 నాటికి పోలవరం పనులు 72 శాతం పూర్తయ్యాయి. దీనికి కారణం డబుల్ ఇంజిన్ సర్కార్. తర్వాత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన పనులు 3.84శాతం మాత్రమే. ఇప్పుడు గత ఏడాదిలో డబుల్ ఇంజిన్ పాలనలో జరిగిన పనులు 5.93శాతం. ఐదేళ్లలో జరిగిన పనుల కన్నా ఏడాదిలో జరిగింది చాలా ఎక్కువ. ఒక్క పోలవరం మాత్రమే కాదు, డబుల్ ఇంజిన్ పాలనలో అమరావతి నిర్మాణం పరుగులు పెట్టింది. మళ్లీ ఇప్పుడు ఆ వేగం కనిపిస్తోంది. పదకొండేళ్ల మోదీ పాలనలో భారత పురోగతి అంకెల్లో చెప్పుకుంటే ఇంత పురోగమించామా అని మనం ఆశ్చర్యపోతాం. 2014లో భారతదేశ నామినల్ జీడీపీ సుమారు 2.1 ట్రిలియన్ యూఎస్ డాలర్లు. 2025%–%26 ఆర్థిక సంవత్సరంలో నామినల్ జీడీపీ సుమారు 4.3 ట్రిలియన్ యూఎస్ డాలర్లు. పదకొండేళ్లలో జీడీపీ రెట్టింపు అయింది. జపాన్‌ను అధిగమించి భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. పర్చేసింగ్ పవర్




పారిటీ' (%ప్రా%) ఆధారంగా, భారతదేశం ప్రపంచంలో చైనా, అమెరికాల తర్వాత మూడవ స్థానంలో ఉంది. అదే పదకొండేళ్ల కిందట భారత్ స్థానం 20! భారత్ విదేశాంగ విధానం ఎంత బలంగా ఉందో పాకిస్తాన్‌పై ఆపే  పదకొండేళ్లుగా పరిగెడుతున్న పురోగతి ంషన్ సిందూర్ నిరూపించింది. పాకిస్థాన్‌కు చైనా, టర్కీ మద్దతు తెలిపాయి. అంతమాత్రానికే ఆ దేశానికి ప్రపంచమంతా అండగా ఉందని మన దేశంలో ఉంటూ మన దేశానికే వ్యతిరేకంగా మాట్లాడేవారు చెబుతూ ఉంటారు. కానీ భారత్ సూపర్ పవర్‌గా ఎదిగితే తమ ఆధిపత్యానికి భంగం కలుగుతుందని భయపడే దేశాలు, మతమౌఢ్యం ఎక్కువగా గల దేశాలు మాత్రమే పాకిస్థాన్‌కు మద్దతు పలికాయి. మిగతా ప్రపంచం అంతా పహల్గాం దాడిని ఖండించింది. ఆపరేషన్ సిందూర్‌ను అభినందించింది. అంతర్జాతీయంగా భారత్ ఇమేజ్ పెరగడానికి ముఖ్య కారణం అంతర్గత అభివృద్ధి. అన్ని రాష్ట్రాలు కలిస్తేనే భారతదేశమనే స్ఫూర్తిని టీమ్ ఇండియాగా భావించిన ప్రధానమంత్రి మోదీ అన్ని రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా పదకొండేళ్లుగా సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు. ఈ పదకొండేళ్ల కాలంలో దేశంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయి. భారత్‌మాల పరియోజన ద్వారా సుమారు 50వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 550 జిల్లా కేంద్రాలను నాలుగు%–%లేన్ హైవేల ద్వారా అనుసంధానించారు. భారతదేశ తీరప్రాంత మౌలిక సదుపాయాల ఆధునీకరణ, కొత్త ఓడరేవుల నిర్మాణం, తీర ఆర్థిక మండళ్ల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేశారు. 1,386కి.మీ పొడవైన ఢిల్లీ, ముంబై ఎక్స్‌ప్రెస్ హైవేను లక్ష కోట్లతో పూర్తి చేస్తున్నారు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్, చినాబ్ బ్రిడ్జి వంటి ఇంజనీరింగ్ అద్భుతాలు ఇందులో ఉన్నాయి. దేశం పురోగతికి అభివృద్ధి ఎంత ముఖ్యమో ప్రజా సంక్షేమం కూడా అంతే ముఖ్యం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2025 నాటికి 3 కోట్ల అదనపు ఇళ్లను నిర్మిస్తోంది. 25 కోట్ల మంది పేదలకు గృహభద్రతను అందిస్తుంది. స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా 2024 నాటికి దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా గృహాలకు టాయిలెట్లు నిర్మించారు. ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా 2024 నాటికి 10 కోట్లకు పైగా కుటుంబాలు లబ్ధి పొందాయి. ఆరోగ్య ప్రమాణాలు పెంచుకున్నాయి. ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన పథకం ద్వారా 2024 నాటికి 10 కోట్లకు పైగా ఎల్‌పీజీ కనెక్షన్‌లు అందించారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 2024 నాటికి 12 కోట్లకు పైగా రైతులకు రూ.2.5లక్షల కోట్లకు పైగా నేరుగా బదిలీ చేశారు. 'నేషన్ ఫస్ట్' నినాదంతో దేశాన్ని ప్రపంచం స్థాయి శక్తిగా మార్చే లక్ష్యంతో పాలన సాగిస్తే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో ఈ పదకొండేళ్ల ప్రధాని మోదీ పాలనలో ఋజువైంది. ఇదే వేగంతో, దార్శనికతతో ముందుకు సాగితే వచ్చే దశాబ్దంలో భారత్ ప్రపంచాన్ని శాసిస్తుంది.

# తెలంగాణ జీవన స్పర్శ బాపు






ఎవరికైనా తల్లిదండ్రులే ఆదర్శం. బిడ్డలకు వారే నిజమైన హీరోలు. హీరోలంటే 'రీల్' జీవితంలోని వారు కాదు, 'రియల్' జీవితంలోని వారు. ఆ తల్లిదండ్రులు లేని రోజొకటి వస్తుందనే విషయం ఊహకు కూడా రాదు. అకస్మాత్తుగా కన్నవారు దూర మైతే ఆ దుఃఖం ఎంత వేదనాభరితమో ఊహించాల్సిందే. గడ్డం సతీష్ పుస్తకం 'బాపు' అలాంటి వేదనాభరిత తలపోత. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి తెలంగాణ పల్లె పేద రైతు. తల్లి అజ్జిరవ్వ (వజ్రమ్మ). 30 గుంటల తరిపొలం, 10 గుంటల శెల్క (పెరడి)లో జీవితమంతా ఆ మట్టితోనే బతికిన పేద రైతు. ఆరుగాలం కష్టించి పనిచేసినా ఆ పూటకు ఎల్లదీసుకోవటమే కనాకష్టంగా జీవితాన్ని గడిపిన కష్టజీవి. ఉన్నొక్క బిడ్డ పెండ్లి కోసం తరిపొలాన్ని, కన్న కొడుకు కాలేజీ ఫీజు కోసం ఇంటి పైకప్పుగా ఉన్న రేకులను అమ్మిన కూలి రైతు. ఆయన జీవితాన్ని చెప్పే క్రమంలో తెలంగాణ జీవన సౌందర్యం ఈ పుస్తకం పేజీల నిండా పరుచుకున్నది. 'బాపు'లో విజువల్ ఫ్రేమ్ లన్నీ రవివర్మ గీసిన అందమైన సహజమైన తెలంగాణ జీవన చిత్రాల వంటివి. ఈ పుస్తకంలో ఉన్న ఇరవై రెండు దృశ్య ఖండికలలో మొదటి మూడు సతీష్ తండ్రి గడ్డం రామస్వామి స్మరణలో రాసినవి కాగా, తర్వాతి ఆరు ఆయనతో ఉన్న ఆవిరవని అనుభవాలు, జ్ఞాపకాలు. సతీష్ రాతలో ఉత్తర తెలం గాణ యాస వన్నెలద్దుకున్నది. తెలంగాణ మట్టి పరిమళం అద్దుకున్న భాష ఎంత అందమైనదో సతీష్ రాసిన ప్రతి వాక్యం లోనూ కనపడుతుంది: "ఎప్పుడు అడ్లమ్మినా లాగోడి కర్సులు, కైకిలోళ్ల కర్సులు అన్నివోను మిగిలేటియి రెండు వేలో, మూడు వేలో. అవిదెచ్చి అజ్జిరవ్వకిస్తే వాటిని ఓరకు వెట్టేది అమ్మ. ఓరకు వెట్టుడంటే బ్యాంకు లాకర్లనో, అల్మార్లనో గాదు. ఇటుకపెల్లల కిందనో, బియ్యం సంచిల్నో.. సందుగుల్నో దాసివెట్టేది. ఇగ ఇంట్ల పైసలుంటే బాపు చేతులుత్తగుండయి. వాటిని నాల్గయిదు సార్లు లెక్కవేద్తడు. అట్లెందుకు, అన్ని సార్లు లెక్కవెడ్తవే బాపు.. అని నేనోసారి అడిగిన. 'మీ అయ్య ఊకె లెక్కవెడ్తే పైసలు డబులైతయిరా' అని అజ్జిరవ్వ పరాష్కమాడుకుంట ఇల్లూడుస్తున్నది. 'నిజమేనానె బాపు' అని అడిగిన. 'దాని మొకం.. అదట్లనే ఒర్రుతది బిడ్డా. మన జేతుల గిన్నిగనం పైసలెప్పుడుంటయిరా, అడ్ల పైసలొచ్చినప్పుడేనాయె! రెండు మూడ్రోజులైతే ఎక్కడియక్కడ గడ్తం. అట్లా గట్టినంక మనకేం ఉంటయి. ఐదార్నెల్లు కట్టవడ్తె అచ్చిన పైసల్ని నాలుగైదు సార్లనన్న లెక్కవెట్టుకోవద్దారా? కట్టాన్ని కండ్ల నిండా సూసుకోవద్దారా కొడుకా?" ('రేకుల కింద రెక్కలు') ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చినంక పెట్టుబడులు, చేసిన అప్పులు పోను ఏమీ మిగలని జీవితాలకు, వడ్లు మార్కెట్‌కు పంపి అమ్మిన తర్వాత వచ్చిన బిల్లు పైసలనే తనివిదీరా లెక్కవెట్టి తుర్తిపడే తెలంగాణ రైతు జీవితాల మురిపాలు, ఆనందాలకు ఇదొక తార్కానం. తెలంగాణ జన జీవితంలోని కష్టనష్టాలు, కన్నీళ్లు, చిన్న చిన్న ఆనందాలు, పిల్లల మురిపాలు ఒక ఎత్తు అయితే, శ్రమజీవుల జీవనంలోని ప్రజాస్వామికత మరో ఎత్తు. స్త్రీ పురుష సమానత్వం విలువల గురించి సిద్ధాంతాలు, వాద సంవాదాలు ఎన్నో ఉన్నాయి. కానీ, సహజంగానే తెలంగాణ జన జీవితంలో ప్రజాస్వామికత, స్త్రీ పురుష సమానత్వం అడుగడుగునా కనిపిస్తుంది. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి, తల్లి అజ్జిరవ్వనే తీసుకుంటే%–% రామస్వామి పొద్దున ఎగిలివారంగనే (అంటే ఉదయం నాలుగున్నర ఐదు గంటలకు) లేసి పొయ్యి అంటివెడ్తడు. కిరసనాయిల్, ఇంకా ఇతర చెత్తా చెదారం లేకుండనే పొయ్య అంటివెట్టుట్ల అతనికి అతనే సాటి. పొయ్యి అంటివెట్టి ఇంటిల్లి పాదికి ఆ పొయ్యి మీద చాయ వెడ్తడు. ఆ తర్వాత అజ్జిరవ్వ లేసి బాసన్లు తోమి పొయ్యి అల్కి, ఇంటిముంగట వాకిలు ఊడుస్తది. అప్పుడు రామస్వామి బోరింగ్ కాన్నుంచి బిందెల నీళ్లు తెచ్చి వాకిట్ల సల్లుతడు. రామస్వామి నీళ్లు జల్లితే అజ్జిరవ్వ ముగ్గులేస్తది. అజ్జిరవ్వ బట్టలుతికితే రామస్వామి ఆరేస్తడు. ఏడెనిమిది గంటలకల్ల ఇంత వండి బిడ్డకు బడికి సద్దిగట్టి, మిగిలింది గిన్నెల వెట్టుకొని, నెత్తిమీద గంప ఎత్తుకొని బాయికాడికి బయల్దేరుతరు. ముంగట రామస్వామి, ఎనుక అజ్జిరవ్వ. రామస్వామి వాడ్కకల్లు ఇంత తాగి సొలుగుకుంట వచ్చినా అజ్జిరవ్వ పరాష్కం ఆడుకుంటనే మొట్టీలు మొత్తినా, రామస్వామి నవ్వుకుంటనే, "ఇగ సాల్ తియ్యె.. ఎగసెక్కాలు. నేను కొంచెం సొల్గిన కనీ.. కిందవడి ఇజ్జిత్ కచ్రా చేసుకొని ఎచ్చీర్కం కాలె తియ్యె" అని చెప్పుకుంటడు. ఎన్ని కష్టాలొచ్చినా కలిసి మాట్లాడుకొని ఎల్లదీసుకునే ఉపాయం జేస్తరు. ఆలు మొగలుగా స్త్రీ పురుషుల సహజీవనం ఎంత ప్రజాస్వామికంగా ఉంటదో తెలంగాణ జన జీవితమే తార్కానం. ఈ ప్రజాస్వామిక జీవనం యాంత్రిక మధ్యతరగతి నగర జీవితాల్లో చూడటం సాధ్యం కాదు. పిల్లలను నాలుగైదేండ్ల నుంచే ప్రత్యేక పడకగదుల్లో బంధించే నవనాగరిక జీవనంలో అమ్మానాన్నల అనురాగ స్పర్శ వారికి అందుతున్నదా? నిజానికి ఇవ్వాళ పిల్లల్లో ఉన్న మానసిక వికారాలకు పునాది ఇక్కడనే ఉన్నదా? ఈ మధ్యన బంధువు పురుడు పోసుకుంటే%–% పరామర్శ కోసం ఓ హాస్పిటల్‌కు పోయిన. పుట్టిన ఒక రోజు పసికందు ఏడుస్తుంటే, ఆపరేషన్ తర్వాత ఇంకా కదల్లేని స్థితిలో ఉన్న తల్లి దగ్గర పడుకోబెడితేనే పాపకు తల్లి స్పర్శ అందుతుందనీ, అప్పుడే పాప ఏడుపు మానుతుందని నర్సులు చెప్పటం విని కదిలిపోయాను. తల్లి స్పర్శ లేకుండా చేయటమే నాగరికత అయితే, అది అనవసరం. ఈ నేపథ్యంలో గడ్డం సతీష్ రాసిన 'బాపు' తెలంగాణ తల్లి స్పర్శ.

# రైతు లాభంతో కార్పొరేట్లకు నష్టమా



శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంలో 'బిజినెస్ స్టాండర్డ్' అనే ఒక ఆంగ్ల వాణిజ్య పత్రిక ఆయనను ఇంటర్వ్యూ చేసింది. గతంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పని చేసి, వ్యవసాయ రంగం పట్ల విశేష శ్రద్ధ చూపిన వాడిగా, కేంద్రంలో ఆయన హయాంలో రైతాంగానికి మంచి జరుగుతుందని మనం ఆశించడం సహజం. కాగా, ఆయన ఇచ్చిన ఈ ఇంటర్వ్యూను పరిశీలిస్తే ఆయన పని చేస్తూన్న చట్రంలో రైతాంగానికి ఆయనైనా ఎవరైనా పెద్దగా ఒరగ పెట్టగలగింది ఏమీ లేదని అర్థం అవుతుంది. మొదటగా అసలు దేశంలో రైతాంగానికి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కావల్సింది ఏమిటి? అనేది ప్రశ్న. దీనికి రెండు జవాబులు ఉన్నాయి: ఒకటి వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడం. రెండవది%–% వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను హామీ చేయడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం. ?అనేక దశాబ్దాల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే, హరిత విప్లవం అనంతరం దేశంలో వ్యవసాయ ఉత్పత్తి భారీగా పెరిగినప్పటికీ, వ్యవసాయదారుల స్థితిగతులు మాత్రం రాను రాను దిగజారిపోతున్నాయి. 1970–2015ల మధ్య 45ఏళ్ళ కాలంలో గోధుమలకు కనీస మద్దతు ధర కేవలం 19 రెట్లు మాత్రమే పెరిగింది. కాగా, అదే కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయాలు 120 రెట్లు, కళాశాల ఉపాధ్యాయుల వేతనాలు 150 రెట్లు, పాఠశాల ఉపాధ్యాయుల ఆదాయాలు 280 రెట్లు పెరిగాయి! అంటే ఇక్కడ, ఉత్పత్తిని పెంచుతూ పోయినా రైతాంగం ఆర్థిక స్థితి మెరుగుపడదని మనకు అర్థం అవుతుంది. ఇందుకే స్వయంగా శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయరంగ 'అనుకూల' పాలనా కాలంలో కూడా మధ్యప్రదేశ్‌లో రైతాంగ సమస్యలు అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వాస్తవానికి శివరాజ్ సింగ్ పాలనా కాలంలో మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ రంగం దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అద్భుతమైన ముందడుగు సాధించింది. అక్కడ ఉత్పత్తి విపరీతంగా పెరిగింది. ఉదాహరణకు, ఆ రాష్ట్రంలో 2011%–%12లో 149 లక్షల టన్నులుగా ఉన్న వరి, గోధుమలు, ముతకధాన్యాలు, పప్పుధాన్యాల ఉత్పత్తి, 2021%–%22 నాటికి 349 లక్షల టన్నులకు, అంటే రెట్టింపుకు పెరిగింది. ఇది, ఆ రాష్ట్ర వ్యవసాయ రంగంలో సగటున 9.12 శాతం వార్షిక వృద్ధి రేటుకు సమానం. ఇంతగా ఉత్పత్తి సాధించినప్పటికీ రైతాంగానికి వ్యవసాయం మాత్రం లాభసాటి కాలేదు. పైగా, ఈ రికార్డు స్థాయి పంటల ఉత్పత్తితో మార్కెట్‌లో సరఫరా భారీగా పెరిగి ధరలు పతనమయ్యాయి. రైతులు రికార్డు స్థాయి పంటలను పండించినా, వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిన్నా%–% అంటే, పంట ఉత్పత్తి పెరిగినా, పడిపోయినా%–% అంతిమ ఫలితం మాత్రం రైతు నష్టపోవడమే అన్నది మధ్యప్రదేశ్ రైతాంగానికి అర్థమయింది. అందుకే 2017లో మధ్యప్రదేశ్‌లోని మాందసూర్‌లో రైతాంగం ఆందోళనలకు దిగింది. గిట్టుబాటు ధరల కోసం, వర్షాభావం వల్ల జరిగిన పంట నష్టానికి పరిహారం కోసం ఉద్యమిస్తోన్న రైతాంగంపై కాల్పులు జరిగాయి, ఆరుగురు రైతులు చనిపోయారు. ఫలితంగా, వ్యవసాయ ఉత్పత్తిలో ప్రగతి సాధించినప్పటికీ, మధ్యప్రదేశ్‌లో 2018 ఎన్నికలలో శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఓటమి పాలయ్యింది. ఈ సమస్యల నేపథ్యంలోనే దేశ రైతాంగం కూడా మూడు రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీని చుట్టుముట్టి ఆందోళనకు దిగింది. ప్రధాని నరేంద్ర మోదీ రైతాంగానికి క్షమాపణ చెప్పి ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకున్నారు. అలాగే కనీస మద్దతు ధర అంశం పైన కమిటీని కూడా ఏర్పరిచారు. అయితే, అనంతంగా సాగుతోన్న చర్చోపచర్చలు, కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచనల తర్వాత కూడా, నేటికీ, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలనే రైతాంగ డిమాండ్ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఈ విషయంలో ప్రభుత్వ మొండి వైఖరికి కారణం ఏమిటి? ఇంటర్వ్యూలో ఈ అంశంపై శివరాజ్ సింగ్ చౌహాన్ పలుమార్లు జవాబును దాటవేశారు.. వీరు ధరల భారాన్ని భరించలేక తమ యజమానులను అధిక వేతనాల కోసం డిమాండ్ చేస్తారు. అదీ అసలు కథ! అంటే, రైతుకు మద్దతు ధర ఇవ్వటం వల్ల ఉద్యోగులూ, కార్మికులు అధిక వేతనాల కోసం కార్పొరేట్ల మీద ఒత్తిడి తెస్తారు కాబట్టే, కార్పొరేట్లకు ఇబ్బంది కలుగుతుంది కాబట్టే, ప్రభుత్వం మద్దతు ధరలకు సుముఖంగా లేదు! కార్మికులనూ, ఉద్యోగులనూ సాధ్యమైనంత తక్కువ వేతనాలతో పని చేయించుకోవడం కార్పొరేట్ల స్వభావం. లాభాలను పెంచుకోవడం కోసం వారికి ఇది అవసరం. దీని కోసం నగర ప్రాంతాల్లో నిత్యవసరాల ధరలు సాధ్యమైనంత తక్కువ ఉండటం కూడా వారికి అవసరం. ఇందుకోసమే కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు రైతు ప్రయోజనాలనూ, ఆర్థిక స్థితిగతులనూ పణంగా పెట్టి, వారి ఉత్పత్తులను తక్కువ ధరకు నగరాలకు తరలిస్తున్నాయి. నేడు అమలు జరుగుతున్న సంస్కరణల సారాంశం ఇదే. గ్రామాలను కొట్టి నగరాలకూ పెట్టడమే! నగరాలకు పెట్టడమంటే అంతిమంగా నగర ప్రాంత కార్పొరేట్లకు దోచిపెట్టడమే! ఈ క్రమంలో గత మూడు దశాబ్దాలుగా రైతాంగానికి వ్యవసాయం నష్టదాయకమై, వారి ఆత్మహత్యలు పెరిగిపోయాయి. అలాగే, గిట్టుబాటు ధరలకు చట్టబద్ధతను ఇచ్చేందుకు ప్రభుత్వాల అయిష్టత వెనుక మరో కారణం కూడా ఉంది. అది నగర ప్రాంతాల్లోని కార్పొరేట్లకు అవసరమైన కార్మికులు, ఉద్యోగుల సరఫరా. వ్యవసాయ రంగంలో బతకడం కష్టమైతేనే రైతు వలసకూలీగా మారి నగర బాట పడతాడు. కార్పొరేట్లకు కావల్సింది ఇదే. నగరాలలో మానవవనరుల సరఫరా అధికంగా ఉండాలి. ఉంటేనే ఉపాధి కోసం పోటీ పెరుగుతుంది. పెరిగితేనే ఉద్యోగులకు ఇచ్చే వేతనాలను తగ్గించే అవకాశం కార్పొరేట్లకు కలుగుతుంది. దీని తాలూకు మరొక కొనసాగింపే %–% ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చివేసే ప్రయత్నం. ఈ పథకం వలన గ్రామాల్లో ఉపాధి పెరిగి నగర ప్రాంతాలకు వలసలు తగ్గుతాయి. దీనివల్ల నగర ప్రాంత కార్పొరేట్లకు కార్మికుల సరఫరాను తగ్గిపోతుంది. శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యక్తిగతంగా ఎంతటి మానవీయ కోణం కలిగిన వారయినా, రైతాంగానికి మేలు కోరుకునే వారయినా, వాస్తవంలో ఆయన వర్గపరిమితులు, రాజకీయ పరిమితులు దానిని అనుమతించవు. ఇక ఇప్పుడు ఈ ప్రభుత్వాల హయాంలో కనీస మద్దతు ధరకు చట్టబద్ధత అటుంచి, కనీసం అమెరికాతో వాణిజ్య ఒప్పంద చర్చలలో దిగుమతి టారిఫ్‌ల తగ్గింపు పేరుతో భారత వ్యవసాయ రంగం పూర్తిగా బలిపీఠం ఎక్కదని ఆశించడం మాత్రమే మనం చేయగలిగింది!



# బాలయ్య కోసం ఐకాన్ స్టార్, సీఎం రేవంత్.. గెట్ రెడీ


## డిసెంబర్ 5న రిలీజ్ కానున్న 'అఖండ 2: తాండవం' కోసం మేకర్స్ భారీ స్కెచ్ వేశారు.

## అయితే సినిమా కంటే ఇప్పుడు ప్రీ రిలీజ్ ఈవెంట్ గురించే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది.

నందమూరి బాలకృష్ణ సినిమా అంటేనే మాస్ జాతర. అందులోనూ 'అఖండ' లాంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ కి సీక్వెల్ వస్తుందంటే ఆ అంచనాలు ఏ రేంజ్ లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. డిసెంబర్ 5న రిలీజ్ కానున్న 'అఖండ 2: తాండవం' కోసం మేకర్స్ భారీ స్కెచ్ వేశారు. అయితే సినిమా కంటే ఇప్పుడు ప్రీ రిలీజ్ ఈవెంట్ గురించే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ వేదికపై జరగబోయే ఒక అరుదైన కలయిక ఇప్పుడు రాజకీయ, సినీ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. దేవతా సుందరి దివ్యదర్శనం ఇలా అయింది హైదరాబాద్ లో జరగనున్న ఈ గ్రాండ్ ఈవెంట్ కు ఇద్దరు పవర్ ఫుల్ గెస్ట్ లు రాబోతున్నారని సమాచారం. ఒకరు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాగా, మరొకరు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. వీరిద్దరూ ఒకే స్టేజ్ మీద కనిపించనుండటమే ఇప్పుడు అసలైన ట్విస్ట్. గతంలో 'పుష్ప 2' రిలీజ్ సమయంలో జరిగిన కొన్ని పరిణామాల వల్ల వీరి మధ్య చిన్నపాటి గ్యాప్ వచ్చిందని, ఒక రకమైన కోల్డ్ వార్ నడిచిందని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఇప్పుడు బాలయ్య బాబు సాక్షిగా ఆ గ్యాప్ తొలగిపోనుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. లాలో : అప్పుడు రూ.50 లక్షలు, ఇప్పుడు 60 కోట్లు..! నిజానికి అల్లు అర్జున్ కి, 'అఖండ' ఫ్రాంచైజీకి ఒక సెంటిమెంట్ లింక్ ఉంది. 2021లో 'అఖండ' మొదటి భాగం ప్రీ రిలీజ్ ఈవెంట్ కు కూడా బన్నీనే చీఫ్ గెస్ట్ గా వచ్చారు. ఆ సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో మనందరికీ తెలుసు. ఇప్పుడు ఆ సెంటిమెంట్ ని కంటిన్యూ చేస్తూ, సీక్వెల్ కి కూడా ఆయన్నే ఆహ్వానించారు మేకర్స్. ఆనాడు "జై బాలయ్య" అంటూ బన్నీ చేసిన సందడి ఇంకా ఎవరూ మర్చిపోలేదు. ఇక బాలకృష్ణ, అల్లు అర్జున్ మధ్య ఉన్న బాండింగ్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఆహాలో వచ్చే 'అన్ స్టాపబుల్' షోలో వీరిద్దరూ చేసిన రచ్చ చూశాక, వారి మధ్య ఎంత ఫ్రెండ్లీ రాపో ఉందో ఆడియన్స్ కు అర్థమైంది. ఏజ్ గ్యాప్ ఉన్నా సరే, "బ్రో" అనుకునేంత చనువు వీరి సొంతం. ఇప్పుడు అదే చనువుతో బాలయ్య పిలవగానే, బన్నీ మరోసారి స్టెప్పులేయడానికి రెడీ అయిపోయారు. అంటే.. హీరోయిన్‌తో ప్రేమకథ నిజమేనా? ఈ ఈవెంట్ కేవలం గెస్ట్ లతోనే కాదు, విజువల్ గా కూడా గ్రాండ్ గా ఉండబోతోంది. భారీ లైటింగ్ సెటప్, వేలాది మంది అభిమానుల మధ్య ఈ వేడుకను నిర్వహించనున్నారు. మరోవైపు నవంబర్ 21 బెంగళూరు దగ్గరలోని చిక్కబళ్లాపూర్ లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కూడా ప్లాన్ చేశారు. అక్కడ శివరాజ్ కుమార్ గెస్ట్ గా వస్తున్నారు. ఇలా రెండు రాష్ట్రాల్లోనూ బాలయ్య ప్రమోషనల్ మోత మోగిస్తున్నారు. 'అఖండ 2' ఈవెంట్.. అటు పొలిటికల్ గా, ఇటు సినిమాటిక్ గా ఒక స్పెషల్ ఎట్రాక్షన్ కానుంది. రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే వచ్చే కిక్కే వేరు. ఇక డిసెంబర్ 5న థియేటర్లలో శివతండవం చూడటానికి ఫ్యాన్స్ ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకోవడానికి రెడీగా ఉన్నారు. మరి అ సినిమా ఎలాంటి కిక్ ఇస్తుందో చూడాలి.



# దేవతా సుందరి దివ్యదర్శనం ఇలా అయింది



కొన్నేళ్లుగా బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ అన్ లిమిటెడ్ గ్లామరస్ ట్రీట్ కి అభిమానులు అడిక్ట్ అయిపోయిన సంగతి తెలిసిందే. సీకే(కెల్విన్ క్లెయిన్) దేవతా సుందరిగా యువ హృదయాలలో గుడి కట్టుకుంది. సీకే బ్రాండ్ లోదుస్తులను ధరించి ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్లతో దిశా అంతర్జాలంలో గుబులు రేపుతూనే ఉంది. ఒక్క సీకే బ్రాండ్ తోనే ఈ బ్యూటీ కోట్లాది రూపాయల ఆదాయాన్ని ఆర్జిస్తోంది. అదంతా అటుంచితే, దిశా పటానీ బికినీ షూట్లు, మోనోకినీ షూట్లకు అంతర్జాలంలో ఉన్న గిరాకీ గురించి విధితమే. పర్ఫెక్ట్ ఫిట్ బాడీతో ఫోటోషూట్ల క్వీన్‌గా దిశా పటానీ మైండ్ బ్లాకింగ్ ట్రీట్ నిరంతరం హీటెక్కిస్తూనే ఉంది. తాజాగా దిశా పటానీ నెవ్వర్ బిఫోర్ హాలి లుక్ లో ప్రత్యక్షమైంది. అందమైన మంచి ముత్యాలు, మిరుమిట్ల క్రిస్టల్స్ తో తీర్చిదిద్దిన అద్భుతమైన శారీ లుక్ లో పటానీ మతులు చెడగొడుతోంది. గోల్డ్ కలర్ శారీ, డిజైనర్ రివీలింగ్ బ్లౌజ్ లో దిశా దేవతా సుందరిని తలపిస్తోంది. బాలయ్య కోసం ఐకాన్ స్టార్, సీఎం రేవంత్.. గెట్ రెడీ దిశా ఈ కొత్త లుక్ లో మతులు పోగొడుతోంది. రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమలు సైతం కుళ్లుకునేంత అందంగా ఉందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ యువతరంలో వైరల్ గా మారుతోంది. ముత్యాలు, ఆభరణాలతో అందంగా అల్లిన మయూరంలా హృదయాలను మీటుతోందని యూత్ ఫిదా అయిపోతున్నారు. దిశా కెరీర్ మ్యాటర్‌కి వస్తే... చివరిగా ఈ బ్యూటీ కల్కి 2898 ఏడి లో కనిపించింది. కొన్ని ఫ్లాపు సినిమాల కారణంగా దిశా సౌండ్ సౌత్ లో అంతగా వినిపించడం లేదు. అక్షయ్ కుమార్, రవీనా టాండన్, అనిల్ కపూర్, సంజయ్ దత్, సునీల్ శెట్టిలతో కలిసి నటిస్తున్న %-%వెల్కమ్ టు ది జంగిల్%-% చిత్రీకరణ సాగుతోంది. హెూలీగార్డ్స్ సాగా ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్ అనే అంతర్జాతీయ చిత్రంలోను దిశా కనిపిస్తుంది. అతీంద్రియ శక్తుల నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌కి కెవిన్ స్పేసీ దర్శకత్వం వహిస్తున్నారు. ఇది డిసెంబర్ 20న విడుదల కానుంది.

నార్త్
ఇండియన్
సినిమాలు అనగానే
హిందీ సినిమాలే ఎక్కువగా
గుర్తుకు వస్తాయి.
నార్త్ ఇండియన్ సినిమాలు అనగానే
హిందీ సినిమాలే ఎక్కువగా గుర్తుకు వస్తాయి.

అయితే నార్త్ ఇండియాలో మరాఠీ, పంజాబీ, గుజరాతీ భాషల్లోనూ సినిమాలు రూపొందుతాయి. అయితే చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే ఆయా భాషల్లో సినిమాలు రూపొందుతూ ఉంటాయి. ఆయా భాషల్లో రూపొందిన సినిమాలు హిందీ భాషలోనూ డబ్ కావడం జరుగుతుంది. దాంతో ప్రత్యేకంగా ఆ భాష చిత్రంగా ప్రచారం జరగదు. కానీ కొన్ని సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నప్పుడు, అందరి దృష్టి ఆకర్షించినప్పుడు మాత్రం ఇది ఫలానా భాష చిత్రం అని అంతా అనుకుంటూ ఉంటారు. ప్రస్తుతం గుజరాతి భాషలో రూపొంది సూపర్ హిట్ అయిన లాలో సినిమా గురించి నార్త్ ఇండియాతో పాటు మొత్తం పాన్ ఇండియా ఫిల్మ్ మేకర్స్ మాట్లాడుకుంటున్నారు. సినిమాలో మ్యాటర్ ఏంటా అనే విషయాలను గూగుల్ చేసి మరీ తెలుసుకుంటున్నారు. బాలయ్య కోసం ఐకాన్ స్టార్, సీఎం రేవంత్.. గెట్ రెడీ గుజరాతీ సినిమాలకు ప్రేక్షకాదరణ.. చాలా మందికి గుజరాతీలోనూ సినిమాలు తీస్తారా అనే అనుమానం ఉంది. ఇప్పటి వరకు చాలా తక్కువ సినిమాలు మాత్రమే గుజరాతి నుంచి వచ్చి దేశ వ్యాప్తంగా పాపులారిటీని సొంతం చేసుకున్నాయి. అందుకే గుజరాతీ సినిమాలకు ఎక్కువగా మీడియా పబ్లిసిటీ దక్కలేదు. కానీ తాజాగా వచ్చిన లాలో : కృష్ణ సదా సహాయతే సినిమా మాత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అంకిత్ సఖియా దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో కరణ్ జోషి ప్రధాన పాత్రలో నటించాడు. స్థానిక మీడియా కథనాల ప్రకారం లాలో సినిమా కేవలం రూ.50 లక్షల బడ్జెట్‌తో దర్శకుడు అంకిత్ సఖియా రూపొందించాడు. ఆయన పబ్లిసిటీ ఖర్చులు, ఇతర మొత్తం ఖర్చులు కలిపి కూడా కోటి రూపాయలు ఖర్చు చేయలేదు. అలాంటి చిన్న సినిమాను జనాలు పెద్దగా పట్టించుకోరు. లాలో సినిమాకు సైతం అదే అనుభవం ఎదురైంది. దేవతా సుందరి దివ్యదర్శనం ఇలా అయింది గత నెలలో వచ్చిన లాలో సినిమా... లాలో సినిమా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి వారం రోజులు సినిమా గురించి పెద్దగా చర్చ జరగలేదు. దాంతో థియేటర్లు ఖాళీగా ఉండేవి. మెల్ల మెల్లగా మౌత్ టాక్ రావడం, సోషల్ మీడియాలో సినిమా గురించి చర్చ జరగడం, చిత్ర యూనిట్ సభ్యులు ప్రమోషన్ చేయడం, సినిమాలోని క్లిప్స్ సోషల్ మీడియాలో రావడం వంటి కారణాలతో లాలో సినిమా ఒక్కసారిగా లైమ్ లైట్‌లోకి వచ్చింది. రెండు వారాల తర్వాత సినిమా వసూళ్లు పెరగడం మొదలైంది. విడుదలైన నెల రోజుల్లో సినిమాకు ఏకంగా రూ.50 కోట్ల వసూళ్లు నమోదు అయ్యాయి. ఇప్పటి వరకు ఈ సినిమా దాదాపుగా రూ.60 కోట్ల వసూళ్లు నమోదు చేసినట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఈ నెంబర్ రూ.100 కోట్లు చేరినా ఆశ్చర్యం లేదని గుజరాతీ ఫిల్మ్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంటే.. హీరోయిన్‌తో ప్రేమకథ నిజమేనా? బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన లాలో.. ఈ సినిమాలో లాలో అనే ఒక ఆటో రిక్షా డ్రైవర్ పేదరికం కారణంగా ఈజీ మనీ కోసం ప్రయత్నాలు చేస్తాడు. మద్యానికి బానిస అయిన అతడు అడ్డదారిలో డబ్బు సంపాదించడం కోసం అనుకోకుండా ఒక ఫామ్ హౌస్‌లోకి వెళ్లి చిక్కుకు పోతాడు. ఆ సమయంలో అతడి మానసిక పరిస్థితి ఎలా మారింది, అతడు జీవితంలో ఎదుర్కొన్న సమస్యలకు ఆ ఫామ్ హౌస్‌లో ఎలాంటి పరిష్కారం లభించింది, చివరకు శ్రీకృష్ణుడు అతడికి కనిపించి ఏం చెప్పాడు అనేది సినిమా కథ. ఒక వ్యక్తి జీవితంలో ఎదుర్కొనే సమస్యలను చూపిస్తూనే వాటిని పరిష్కరించుకోవడానికి ఉన్న మార్గాలను సైతం ఈ సినిమాలో చూపించడం జరిగింది. ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే విధంగా లాలో జీవితం, అతడి యొక్క జర్నీ సాగుతుంది. అందుకే సినిమా కేవలం రూ.50 లక్షలతో రూపొంది ఏకంగా రూ.60 కోట్ల వసూళ్లు సాధించింది. ఇలాంటి కంటెంట్ ఓరియంటెడ్ మంచి సినిమాలకు ఎప్పుడూ ప్రేక్షకుల ఆధరణ ఉంటుందని మరో సారి నిరూపితం అయ్యింది.



# అప్పుడు రూ.50 లక్షలు, ఇప్పుడు 60 కోట్లు..!

# కృతి ఇక వాటికి కూడా సై అనేస్తుందా..?


ఉప్పెనతో తెరంగేట్రం తోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న హీరోయిన్ కృతి శెట్టి ఆ సినిమా ఇచ్చిన పుష్ తో ఏకంగా అరడజను సినిమాలు ఆగకుండా చేసింది. మొదటి సినిమా తర్వాత వచ్చిన శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు అమ్మడిని ఒడ్డున పడేసినా నెక్స్ట్ ఇక చేసిన ప్రతి సినిమా డిజాస్టర్ అయ్యింది. ఇక వరుస ఫ్లాపుల వల్ల కృతి శెట్టికి ఛాన్స్ లు కూడా కరువయ్యాయి. చివరగా శర్వానంద్ తో కృతి శెట్టి చేసిన మనమే సినిమా కూడా డిజప్పాయింట్ చేయడంతో అమ్మడు ఇక మరింత రిస్క్ లో పడింది. బాలయ్య కోసం ఐకాన్ స్టార్, సీఎం రేవంత్.. గెట్ రెడీ రవి మోహన్ తో జీనీ.. ప్రదీప్ రంగనాథన్ తో తెలుగులో అవకాశాలు లేవు కానీ తమిళ్ లో కృతి శెట్టికి ఛాన్స్ లు వచ్చాయి. అక్కడ రవి మోహన్ తో జీనీ సినిమా చేస్తున్న కృతి శెట్టి ప్రదీప్ రంగనాథన్ తో కూడా చేసింది. ఈ రెండు సినిమాలు కూడా డిసెంబర్ లో రిలీజ్ కాబోతున్నాయి. తమిళ్ లో తన కెరీర్ బాగుండాలి అంటే కృతి శెట్టి ఈ సినిమాలతో కచ్చితంగా హిట్టు కొట్టాల్సిందే. ఐతే ఈమధ్య అమ్మడు ఫోటో షూట్స్ లో కూడా గ్లామర్ షోతో అదరగొట్టేస్తుంది. దేవతా సుందరి దివ్యదర్శనం ఇలా అయింది కృతి శెట్టి ఫోటో షూట్స్ ఎప్పుడూ సోషల్ మీడియాలో హంగామా చేస్తున్నాయి. ఐతే తనకు తొలి హిట్ ఇచ్చిన టాలీవుడ్ ని దూరం చేసుకోవడం ఇష్టం లేని అమ్మడు ఎలాంటి అవకాశం ఇచ్చినా నాకు ఒకే అనేస్తుందట. ప్రస్తుతం లీడ్ హీరోయిన్ ఛాన్స్ లు కష్టమని భావించిన కృతి శెట్టి స్టార్ సినిమాల్లో ఒక స్పెషల్ సాంగ్ ఛాన్స్ ఇచ్చినా చేయడానికి నేను రెడీ అంటుందట. కృతి శెట్టి స్పెషల్ సాంగ్ చేస్తే ఇప్పుడు అమ్మడు చేస్తున్న గ్లామర్ ఫోటో షూట్స్ కి పర్ఫెక్ట్ ఆప్షన్ అనేలా ఉంటుంది. లాలో : అప్పుడు రూ.50 లక్షలు, ఇప్పుడు 60 కోట్లు..! కృతి వరుస ఫెయిల్యూర్స్.. కృతి శెట్టి కూడా ఇండస్ట్రీలో ఎప్పుడూ మనం అనుకున్న ఆఫర్లు రావడం కష్టం. ఒక్కోసారి అవకాశాలు వస్తున్న మార్గంలో మనం వెళ్లాల్సిందే అన్నట్టుగా ఆలోచిస్తుందట. మరి అమ్మడు నిజంగానే స్పెషల్ సాంగ్స్ కి సై అంటుందా లేదా అన్నది చూడాలి. ఉప్పెనతో తెలుగు తెరకు మరో టాలెంటెడ్ క్యూట్ లుక్స్ హీరోయిన్ వచ్చిందని అనుకున్న ఆడియన్స్ అంతా కృతి ఫెయిల్యూర్స్ చూసి అవాక్కవుతున్నారు. తెలుగులో ఒకే ఒక్క ఛాన్స్ కోసం కృతి శెట్టి చాలా ఆసక్తిగా ఎదురుచూస్తుంది. ఐతే ఆ ఛాన్స్ ఇచ్చి ఆమెను ఎవరు ఎంకరేజ్ చేస్తారన్నది చూడాలి. ఎలాగు కృతి శెట్టి చేస్తున్న ఎల్.ఐ.కె తెలుగులో కూడా రిలీజ్ ఛాన్స్ ఉంటుంది. సో అలా అయినా తెలుగు ఆడియన్స్ ముందుకు మరోసారి అమ్మడు తన టాలెంట్ చూపించే అవకాశం అందుకుంటుంది.

# అంటే.. హీరోయిన్‌తో ప్రేమకథ నిజమేనా?

## నిన్న జరిగిన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తరుణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.




టాలీవుడ్ లోని టాలెంటెడ్ డైరెక్టర్లలో తరుణ్ భాస్కర్ ఒకరు. 'పెళ్లి చూపులు' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన తరుణ్, ప్రస్తుతం డైరెక్టర్ గానే కాకుండా నటుడిగా కూడా బిజీగా ఉన్నారు. అయితే గత కొన్ని నెలలుగా ఆయన కెరీర్ కంటే వ్యక్తిగత జీవితం గురించే ఇండస్ట్రీలో ఎక్కువగా చర్చ జరుగుతోంది. ఆయన ఒక యువ హీరోయిన్ తో డేటింగ్ లో ఉన్నారని, త్వరలోనే కొత్త జీవితం ప్రారంభించబోతున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇన్నాళ్లూ మౌనంగా ఉన్న తరుణ్, ఎట్టకేలకు ఈ విషయంపై నోరు విప్పారు. బాలయ్య కోసం ఐకాన్ స్టార్, సీఎం రేవంత్.. గెట్ రెడీ నిన్న జరిగిన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తరుణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అక్కడ యాంకర్ "మీరు చూసిన వాటిలో గ్రేటెస్ట్ లవ్ స్టోరీ ఏది?" అని అడగగా, తరుణ్ ఏమాత్రం తడబడకుండా ఆసక్తికర సమాధానం ఇచ్చారు. "నా లవ్ స్టోరీనే గ్రేటెస్ట్. ప్రస్తుతం నేను దాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నాను. అది ఇంకా నడుస్తూనే ఉంది" అని చెప్పడం ద్వారా తాను ప్రేమలో ఉన్న విషయాన్ని అఫీషియల్ గా కన్ఫర్మ్ చేశారా అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దేవతా సుందరి దివ్యదర్శనం ఇలా అయింది తరుణ్ ఓపెన్ గా చెప్పినప్పటికీ, ఆ అమ్మాయి పేరును మాత్రం రివీల్ చేయలేదు. అయితే సోషల్ మీడియాలో వినిపిస్తున్న ఆ యువ కథానాయిక పేరే నిజమని నెటిజన్లు ఫిక్స్ అయిపోతున్నారు. గతంలో లతా నాయుడును పెళ్లి చేసుకున్న తరుణ్, రెండేళ్ల క్రితం విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత కొంతకాలం సింగిల్ గా ఉన్న ఆయన, ఇప్పుడు మళ్ళీ ప్రేమలో పడ్డారని తాజా వ్యాఖ్యలతో స్పష్టమైంది. పర్సనల్ లైఫ్ లో ఇంత బిజీగా ఉన్నా, కెరీర్ పరంగా కూడా తరుణ్ దూసుకెళ్తున్నారు. యూత్ ఎంతగానో ఎదురుచూస్తున్న 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ పనుల్లో ఆయన నిమగ్నమయ్యారు. విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, సుశాంత్, వెంకటేష్ కాకమాను కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమా 2026లో విడుదల కానుంది. మరోవైపు హీరోగానూ తరుణ్ తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకుంటున్నారు. 'ఓం శాంతి శాంతి శాంతిహి' అనే సినిమాలో ఆయన మెయిన్ లీడ్ గా నటిస్తున్నారు. ఇందులో తెలుగమ్మాయి ఈషా రెబ్బ హీరోయిన్ గా నటిస్తోంది. ఇలా అటు డైరెక్షన్, ఇటు యాక్టింగ్, మరోపక్క లవ్ లైఫ్.. అన్నింట్లోనూ తరుణ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో ఉన్నారు.



Printed and Published and Owned by Dr. K. HARINATHAREDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.co